జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 332 | హైదరాబాద్, సెప్టెంబరు 22 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# విస్తరణ హుజూరాబాద్ తర్వాతే..!

కరీంనగర్, సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి: హుజూరాబాద్ ఉప ఎన్నికకు మంత్రి వర్గ విస్తరణకు కేసీఆర్ ముడిపెట్టినట్లే కన్పిస్తుంది. వచ్చే ఎన్నికలకు వెళ్లాలంటే కొత్త టీంతో వెళ్లాలన్నది కేసీఆర్ ఆలోచన. ఇందుకోసం మంత్రివర్గాన్ని విస్తరించాలనుకున్నారు. ఈటల రాజేందర్ రాజీనామాతో మంత్రి వర్గంలో ఖాళీ ఏర్పడింది. దీంతో పాటు కొందరు మంత్రులను కేబినెట్ నుంచి తప్పించి కొత్త వారికి అవకాశమివ్వాలని కేసీఆర్ ఎప్పటి నుంచో భావిస్తున్నారు. వరస ఎన్నికలు రావడంతో ఎప్పటికప్పుడు మంత్రి వర్గ విస్తరణను వాయిదా వేస్తూ వస్తున్నారు. మంత్రివర్గంలో చోటు దక్కించుకునేందుకు ఆశావహుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. అయితే హుజూరాబాద్ ఉప ఎన్నికకు ముందు మంత్రి వర్గ విస్తరణ చేపడితే అసమ్మతి, అసంతృప్తి పెరిగే అవకాశముందని కేసీఆర్ ఆలోచిస్తున్నారు. హుజూరాబాద్ ఉప ఎన్నిక జరిగిన తర్వాత తాను అనుకున్నట్లు విస్తరణ చేపట్టవచ్చని ఆయన అనుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న మంత్రి వర్గంలో కొందరి పనితీరు బాగా లేదని కేసీఆర్




అభిప్రాయపడుతున్నారు. పార్టీని నమ్ముకుని ఉన్న మరికొందరు సుదీర్ఘకాలంగా మంత్రి పదవి కోసం చూస్తున్నారు. ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ వెంట ఉన్న సీనియర్ నేతలు ఈసారి తమకు కేబినెట్ లో చోటు దక్కుతుందన్న ఆశతో ఉన్నారు. వీరిందరినీ సంతృప్తి పర్చడం సాధ్యం కాకపోవచ్చు. ఎన్నికల టీం అంటే ఎక్కువగా యువకులకే ప్రాధాన్యత ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే నిజానికి ఈ మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడో పూర్తికావాల్సి ఉన్నా సాగర్, జీహెచ్ఎంసీ ఎన్నికల రాకతో వాయిదా వేస్తు వచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా హుజూరాబాద్ ఉప ఎన్నిక కూడా వచ్చింది. ఈ ఎన్నిక ఫలితాల తర్వాత ఖచ్చితంగా మంత్రి వర్గ విస్తరణను కేసీఆర్ చేపట్టనున్నారు. ఇప్పటికే కొందరికి కేసీఆర్ హామీ ఇచ్చినట్లు కూడా తెలిసింది. ఇటీవల ఢిల్లీ పర్యటన సందర్భంగా ముఖ్యనేతలతో కేసీఆర్ మంత్రి వర్గ విస్తరణపై చర్చించినట్లు సమాచారం.

### ఈటలకు అష్ట బంధం

హుజూరాబాద్ ఉప ఎన్నికలో గెలుపు అంత సులువు కాదని ఈటల రాజేందర్ కు అర్థమయింది. కేసీఆర్ ఈటలను ఓడించేందుకు అన్ని వైపుల నుంచి పక్కా వ్యూహాలను అమలు పరుస్తున్నారు. కేవలం ఈటల రాజేందర్ సానుభూతితో మాత్రమే

(మిగతా 7లో..)



## మూసీకి పెరుగుతున్న ఇన్‌ఫ్లో..

### 2 గేట్ల ద్వారా దిగువకు మూసీ నీటి విడుదల

కేతేపల్లి, సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి: మూసీ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రం ఇన్‌ఫ్లో క్రమంగా పెరుగుతూ వచ్చింది. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గిన నేపథ్యంలో ఈనెల 16న గేట్ల ద్వారా నీటి విడుదలను నిలిపివేశారు. ఆరు రోజుల నుంచి ఇన్‌ఫ్లో పెరుగుతుండటంతో ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం కూడా పెరిగింది. దీంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టు 2, 11 వ నెంబరు క్రస్టు గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి 2566.71 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కాలువలకు 382.63 క్యూసెక్కులు వెళుతుంది. మొత్తం 2984.68 క్యూసెక్కుల నీరు దిగువకు వెళుతుంది. ప్రాజెక్టులోకి 2984.68 ఇన్‌ఫ్లో కొనసాగింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు(4.46 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 643.35 అడుగులుగా (4.03 టీఎంసీలు) ఉన్నట్లు ఏఈ డి.ఉదయ్‌కుమార్ తెలిపారు. నదిలోకి నీటిని విడుదల చేసినందున రైతులు, మత్స్యకారులు, గొర్రెలు, మేకల పెంపకందారులు ఎవరు కూడా నదిలోకి వెళ్లవద్దని ఏఈ కోరారు.

# మద్యం దుకాణాల్లో రిజర్వేషన్ల అమలుకు ఉత్తర్వులు జారీ



హైదరాబాద్,సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి: మద్యం దుకాణాల్లో రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం దుకాణాల్లో గౌడ కులస్థులకు 15శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఇటీవల సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు రిజర్వేషన్ల అమలు కోసం మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ సోమేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. రిజర్వేషన్లు 2021-23 నుంచి అమలులోకి రిజర్వేషన్లు అమలులోకి రానున్నాయి. ఇటీవల దళితుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా దళితబందు పథకానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. పథకంలో రూ. 10లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. సాయంతో ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వ్యాపార, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు కల్పించనున్నట్లు చెప్పారు. అలాగే గతంలో గీత కార్మికులకు సైతం మద్యం దుకాణాల్లో 15శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఇచ్చిన ఈ హామీ మేరకు రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# పవార్ వెన్నుపోటుదారు: శివసేన సంచలన వ్యాఖ్యలు



ముంబై, సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీకి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ వెన్ను పోటు పొడిచారని శివసేన సంచలన వ్యాఖ్యలు చేసింది. పవార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ పార్టీ సీనియర్ నేత అనంత్ గీతె ఈ వ్యాఖ్యలు చేశారు. సోమవారం రాష్ట్రంలో నిర్వహించిన ఓ ర్యాలీలో అనంత్ గీతె మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీకి వెన్ను పోటు పొడిచి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీని శరద్ పవార్ ఏర్పాటు చేశారు. 1999లో ఆయనతో సహా మరో ఇద్దరిని పార్టీ నుంచి తొలగిస్తే ఆ పార్టీ ఏర్పడింది. అనంతరం మహారాష్ట్రలో అదే కాంగ్రెస్ పార్టీతో కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అలాంటి వ్యక్తి మాకెప్పటికీ నాయకుడు కాదు(మిగతా 7లో..)

# మెజారిటీ రాకున్నా.. జస్టిన్ ట్రూడో హ్యాట్రిక్



మాంట్రియల్,సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి: కెనడా ప్రధానిగా మూడవసారి జస్టిన్ ట్రూడో ఎన్నికయ్యారు. తాజా ఎన్నికల్లో తామే గెలిచినట్లు ఆయన ప్రకటించారు. కెనడాలో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోనున్నట్లు ఆయన చెప్పారు. లిబరల్ పార్టీ తరపున ట్రూడో ప్రధాని అభ్యర్థిగా పోటీలో నిలిచారు. కన్జర్వేటి పార్టీ నుంచి ఆయనకు గట్టి పోటీ ఇచ్చింది. లిబరల్ పార్టీ అత్యధిక సీట్లు గెలిచినా.. సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. ట్రూడో తన అధికారాన్ని నిలబెట్టుకున్నారు. ఓటింగ్‌లో పాల్గొన్న కెనడన్లకు ట్రూడో థ్యాంక్స్ తెలిపారు. తన ట్విట్టర్‌లో ఆయన రియాక్ట్ అయ్యారు. లిబరల్ జట్టుపై నమ్మకం ఉంచినందుకు థ్యాంక్స్ చెప్పారు. (మిగతా 7లో..)

# వైఎస్ షర్మిల అరెస్టు



హైదరాబాద్,సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్సార్ టీపీ అధినేత్రి షర్మిలను మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. షర్మిల దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో బోడుప్పల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద ఉదయం ఉద్రిక్తత నెలకొంది. మొదటగా ఆత్మహత్య చేసుకున్న రవీంద్ర కుటుంబాన్ని షర్మిల పరామర్శించారు. అనుమతి నిరాకరించినా నగరంలోని బోడుప్పల్‌లో దీక్షకు కూర్చున్నారు. సాయంత్రం వరకూ దీక్ష కొనసాగుతుందని ప్రకటించారు. దీంతో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు అక్కడికి తరలివచ్చారు. తాము శాంతియుతంగా దీక్ష చేయాలనుకుంటే.. ఎందుకు అనుమతివ్వలేదని ప్రశ్నించేందుకు తర్వాత ఆమె మేడిపల్లి పీఎస్‌కు బయలుదేరారు. (మిగతా 7లో..)






# డ్రగ్స్ కేసుకు సంబంధించి కేటీఆర్‌పై ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దు: రేవంత్‌రెడ్డికి కోర్టు ఆదేశం



హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి:టాలీవుడ్ డ్రగ్స్ కేసు, ఈడీ కేసులకు సంబంధించి తెలంగాణ ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్‌పై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది. ఈ మేరకు రేవంత్‌రెడ్డికి నోటీసులు జారీచేసింది. డ్రగ్స్ కేసుకు సంబంధించి రేవంత్‌రెడ్డి తరచూ తనపై అసత్యపు ఆరోపణలు చేస్తుండటంతో మంత్రి కేటీఆర్ సిటీ సివిల్ కోర్టులో కోటి రూపాయలకు పరువునష్టం దావావేశారు. ఈ నేపథ్యంలో కోర్టు ఇవాళ ఇంజెక్షన్ ఆర్డర్ జారీచేసింది. కాగా, కేటీఆర్ పరువు నష్టం దావాపై అక్టోబర్ 20న విచారణ జరుపనున్నట్లు సిటీ సివిల్ కోర్టు తెలిపింది. మంత్రి కేటీఆర్‌కు డ్రగ్స్ కేసుతో సంబంధం ఉందని, ఆయన డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలని వైట్ చాలెంజ్ పేరుతో రేవంత్‌రెడ్డి ఇటీవల సవాల్ విసిరారు. ఆ సవాల్‌పై స్పందించిన మంత్రి కేటీఆర్.. చర్లపల్లి జైలుకు వెళ్లివచ్చిన వ్యక్తితో కలిసి డ్రగ్ టెస్టుకు వెళ్లి తన స్థాయిని దిగజార్చుకోలేనని, రాహుల్‌గాంధీ డ్రగ్ టెస్టుకు సిద్దమా..? అని ట్విట్టర్‌లో ప్రశ్నించారు. ఈ క్రమంలోనే మంత్రి కేటీఆర్ రేవంత్‌రెడ్డిపై పరువునష్టం దావా కూడా వేశారు.





## డిఎస్పీ ఆర్. ప్రకాష్ ను మర్యాదపూర్వకంగా కలసిన ప్రజాపాలన మరియు స్నేహ టీవి రిపోర్టర్స్

జగిత్యాల, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల డిఎస్పీ ఆర్. ప్రకాష్ ను వారి కార్యాలయంలో ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక, స్నేహ టీవి, మాస్టర్ కీ టీవి ఛానల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బోద మనోహర్ నంద మరియు రిపోర్టర్స్ గొడిసెల రమేష్, బోగ నాగ భూషణ్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించిన జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి స్వశక్తితో ఎదిగిన మహోన్నత వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు ఆయన చూపిన పోరాట పటిమ మరువలేనిదని తెలిపారు. తెలంగాణ సమాజానికి బాపూజీ ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సంధ్యారాణి ఎంపీడీఓ లు మరియు జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులుగా పరమేశ్వర్ రెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులుగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ మందముళ్ళ పరమేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుపుక పోతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఉప్పల్లోని కురుమ నగర్, సౌత్ స్వరూప్ నగర్, సత్యనగర్ ,రామంతాపూర్లోని లక్ష్మీనారాయణ కాలనీ ,చర్చి కాలనీ దేవేందర్ నగర్ కాలనీలవాసులు పరమేశ్వర్ రెడ్డికి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు.

## టీకా తో కాలనీవాసులకు భరోసా



బాలాపూర్:సెప్టెంబర్21,ప్రజాపాలన ప్రతినిధి: కరోనా మహమ్మారి నివారణకు టీకాతో భరోసా కలిగిస్తుందని స్థానిక కార్పొరేటర్ రామోజీ అమితా శ్రీశైలం చారి అన్నారు. బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోకయత్ కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి,పెద్దల సమక్షంలో19వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలం చారి ఆధ్వర్యంలో టీకా సెంటర్ ను కార్పొరేషన్ మేయర్ తో పాటు పలువురు నాయకులు కలిసి ప్రారంభించారు. మంగళవారం రెండో రోజు స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ... ఫస్ట్, సెకండ్ డోస్లు కో వ్యాక్సిన్, కో శిల్డ్ సెకండ్ డోస్, టీకా వేసుకోవడం వల్ల కరోనా మహమ్మారి రాదుఅనే భరోసా కలుగుతుందని ప్రజలందరూ కాలనీవాసులు అంటున్నారని చెప్పారు. కానీ ప్రతి ఒక్కరు ఈ జాగ్రత్తలు పాటించడం మంచిదని చెప్పారు. ప్రతి డివిజన్లో మూడు రోజులు మాత్రమే టీకా వేయించుకోవడం ఇప్పటికీ రెండో రోజు.. రేపు చివరి రోజు కాలనీ వాసులు అందరూ వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్లు శశిధర్ రావు, వెంకట్ రెడ్డి, కే. సదానంద్, బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, పారిశుద్ధ కార్మికుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన రైతు కుటుంబానికి ఆపన్న హస్తం: చేవెళ్ళ మాజీ ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి



వికారాబాద్ బ్యూరో 21 సెప్టెంబర్ ప్రజాపాలన : వికారాబాద్ జిల్లా పరిధిలో గల పూడూర్ మండలానికి చెందిన తిమ్మాపూర్ గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం అప్పుల బాధతో పురుగుల మందు తాగి భార్య భర్తలు జిల్లెల యాదమ్మ, జిల్లెల యాదయ్యలు ఆత్మహత్య చేసుకొన్నారు. మంగళవారం చేవెళ్ళ మాజీ ఎంపి కొండావిశ్వేశ్వరరెడ్డి, డిసిసి అధ్యక్షుడు పరిగి మాజీ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి తో కలిసి మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి 50,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశామని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భార్య భర్తలు ఇద్దరూ చనిపోవడంతో వారి పిల్లలకు రైతు భీమా వచ్చేటట్లు చూడాలని అధికారులకు సూచించామని పేర్కొన్నారు. పిల్లలకు విద్యా పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ఎన్నికల హామీల్లో రైతులకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేయడంతో ఇలాంటి పేద రైతు కుటుంబాలు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నారని మండిపడ్డారు. వారి పిల్లలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో %ణజజ% కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, పిఏసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజిద్ ఖాన్, సర్పంచులు రామస్వామి, అహ్మద్, ఎంపిటిసి లక్ష్మణ్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ వీరయ్య, డైరెక్టర్ చెన్నయ్య, సీనియర్ నాయకులు అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలు




బెల్లంపల్లి సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: ఏఐసిసి సభ్యుడు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు 62 వ జన్మదినోత్సవ వేడుకల్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చిలుముల శంకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంకటీ శ్రీనివాస్, ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్థానిక పద్మశాలి ఫంక్షన్ హాల్లో కొక్కిరాల రఘుపతిరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం కాంటా చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంకటి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు పనిచేస్తున్న ప్రేమ్ సాగర్ రావు మరిన్ని కాలాల పాటు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర మహిళా నాయకురాలు రోడ్డ శారద మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టే తన జీవితం అంటూ పనిచేస్తున్న ప్రేమ్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీకి మరిన్ని సేవలు అందించటానికి ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయన పార్టీ అభివృద్ధికే కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం, ప్రజల కోసం నిర్విరామంగా కృషి చేస్తూ, కోవిడ్ సమయంలో కూడా ప్రజలను కలుస్తూ రెండు లక్షల పైచిలుకు మాస్కులు పంపిణీ చేసి కరోనా వ్యాధి వ్యాప్తి చెందకుండా శానిటైజర్లను, హైపో క్లోరైడ్, ద్రవనాన్ని వివిధ కాలనీల్లో, గ్రామాల్లో, పిచికారి చేయించారని, వారి ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ఆయన పదికాలాలపాటు ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జ్ చిలుముల శంకర్, రాష్ట్ర మహిళా నాయకురాలు రొడ్డ శారద, కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు కస్తూరి శ్రీదేవి, కటకం సతీష్, రోడ్డ తులసీదాస్, ఆదర్శ వర్ధన్, ముడి మడుగుల మహేందర్, రాజలింగు, ఎలుక ఆకాష్, కొండ బత్తిని రామ్మోహన్, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 31వ డివిజన్‌లో కరోనా టీకా సెంటర్ ను ప్రారంభించిన మేయర్



అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న దృశ్యం

బాలాపూర్:సెప్టెంబర్21ప్రజాపాలన ప్రతినిధి : కాలనీవాసులు ప్రతిఒక్కరు తప్పక టీకా వేసుకోవాలని కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ లో శ్రీ సాయి బాలాజీ ఫేస్ 2 కమ్యూనిటీ హాల్ లో మంగళవారం ఉచిత కరోనా టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. అనంతరం ఆమె మాట్లాడుతూ... టీకా అందరూ తప్పక వేసుకొవాలని అన్నారు. మొదటి డోస్ వేసుకునే వారికి కో వ్యాక్జిన్, రెండవ డోస్ వారికి కోవిశిల్డ్ ఇస్తున్నట్లు తెలిపారు. మన కార్పొరేషన్ పరిధిలో వంద శాతం వాక్సినేషన్ పూర్తి



చేయాలని ప్రతి డివిజన్ లో మూడు రోజుల పాటు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదే విధంగా 18వ డివిజన్ కార్పొరేటర్ బండారి మనోహర్ ఆధ్వర్యంలోని సాయి గణేష్ కాలనిలో డ్రైనేజి పనులను కార్పొరేషన్ మేయర్, పలువురు ప్రజా ప్రతినిధులు కార్పొరేషన్ అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. అభివృద్ధిలో కార్పొరేషన్ ఎప్పుడు ముందుంటుందని అంచెలంచెలు డెవలప్మెంట్ అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండారి మనోహర్, వంగేటి ప్రభాకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రఘునందన చారి, కార్పొరేషన్ ఏఈఈ బిక్కు నాయక్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వివాహిత మృతి



వికారాబాద్ బ్యూరో 21 సెప్టెంబర్ ప్రజా పాలన : తల్లిదండ్రులు పెళ్లి సమయంలో బంగారం పెడతామని చెప్పి ఇంత వరకు పెట్టకపోవడంతో ఊరడి మమత ( 21 ) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనంతగిరిపల్లిలో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి గ్రామానికి చెందిన ఊరడి భాగయ్య కుమార్తె మమత (21)ను రామయ్య గూడకు చెందిన దుద్యాల కృష్ణ కుమారుడు నవీన్ (23) కు ఇచ్చి వివాహం జరిపించారు. ఇద్దరు గత రెండు సంవత్సరాల నుండి ప్రేమించుకొని పెద్దలను ఒప్పించి వివాహం చేసుకున్నారు. పెళ్లి చేసే సమయంలో మూడు తులాల బంగారం పెడతామని మమత తల్లిదండ్రులు హామీ ఇచ్చారు. మమత తండ్రి ఊరడి భాగయ్య ఆరోగ్యం క్షీణించడంతో ఆర్థిక పరిస్థితులు తారుమారయ్యాయి. వివాహ సమయంలో మూడు తులాల బంగారం పెడతామన్న హామీని నెరవేర్చలేకపోయాడు. ఇటీవల తల్లిదండ్రుల వద్దకు వచ్చిన మమత బంగారం పెట్టే విషయం గురించి అడుగగా మమత తండ్రి ఊరడి భాగయ్య ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు బాగాలేవు అని చెప్పాడు. ఆర్థిక పరిస్థితులు మెరుగయ్యాక బంగారం పెడతానని అనడంతో మమత మనస్థాపం చెంది బుధవారం మధ్యాహ్నా మూడున్నర గంటల సమయంలో సిమ్మెట పురుగుల గుళికలను మిగ్గింది. వెంటనే స్పందించిన తల్లిదండ్రులు మమతను వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి మెరుగవకపోవడంతో మెరుగైన చికిత్స కొరకు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందింది. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు. దర్యాప్తులో భాగంగా తహసిల్దార్ రవీందర్ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మమత శవాన్ని రక్త సంబంధీకులకు అప్పగించడం జరిగింది.



## 130 మందికి కరోనా వ్యాక్సిన్: వార్డ్ కౌన్సిలర్ ఎలిగేటి సుజాత శ్రీనివాస్

బెల్లంపల్లి సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపెల్లి మున్సిపాలిటీ 16 వ వార్డులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోవిడ్ వ్యాక్సిన్ కేంద్రంలో 130 మందికి వ్యాక్సిన్ చేయించామని వార్డు కౌన్సిలర్ సుజాత శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం నాడు ఆమె వ్యాక్సిన్ కేంద్రంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, జి ల్లా కలెక్టర్ భారతి హెూళీ కేరి, స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు 16 వ వార్డు లో ఏర్పాటుచేసిన కేంద్రంలో మంగళ వారం నాడు మొదటి రోజున్నే 130 మందికి వ్యాక్సిన్ చేయించామని ఇంకా వార్డు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ మిగిలిన రోజుల్లో ఎక్కువమందికి వ్యాక్సిన్ వేయించే విధంగా తగిన అవగాహన కల్పిస్తామని ఆమె అన్నారు. వ్యాక్సిన్ పై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ తీసుకొని కరోనా రహిత వార్డ్ గా చేయాలన్నదే మనందరి బాధ్యత అని బస్తీవాసులకు చెప్పడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రజిత, వార్డు మహిళా అధ్యక్షురాలు పొడి శెట్టి స్వరూప. ఉపాధ్యక్షురాలు బోనాల స్వప్న . కళావతి పసర్తి. దేవసాని రాజేశ్వరి. ఆర్ పి అరుణ. తెరాస నాయకుడు ఎలిగేటి శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో పోల్కంపల్లి గ్రంధాలయం పునరుద్ధరించాలని గ్రామస్తుల డిమాండ్



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో గ్రంథాలయం ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయాన్ని సంరక్షించే నాథుడే కరువయ్యాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1999లో పోల్కంపల్లి గ్రంథాలయాన్ని జెడ్ పి టి సి లక్ష్మీపతి గౌడ్ సహకారంతో జిల్లా పరిషత్ నిధుల నుండి 2 లక్షలు వెచ్చించి నిర్మించారు. వినియోగంలో లేని ఈ గ్రంథాలయాన్ని కొంతమంది కబ్జా చేసుకోవాలని చూస్తున్నారని ఇది ఇలాగే ఉంటే నిర్మాణం పూర్తిగా శిథిలమై పోయే అవకాశం ఉందని ప్రభుత్వం విద్యా శాఖ వారు గ్రంథాలయాన్ని పరిశీలించి వెంటనే వినియోగంలోకి తీసుకొచ్చి పునరుద్ధరించిన అట్లయితే గ్రామ యువత పుస్తక పఠనం, కవిత్వము, కరెంట్ అఫైర్స్ తదితర విషయాలు చదువుతూ చదువు ఉద్యోగాల్లో ముందుకు వెళ్లి విజయాలను సాధిస్తారని ఎస్ఎంసి చైర్మన్ కంబాలపల్లి కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పేదింటి ఆడబిడ్డకు ముఖ్యమంత్రి కానుక కళ్యాణలక్ష్మీ షాదిముబారక్: ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, 21 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ కళ్యాణలక్ష్మీ షాదిముబారక్ చెక్కులను జగిత్యాల పట్టణానికి చెందిన 137 మంది అడబిడ్డలకు కోటి 36 లక్షల 66 వేల 776/- రూపాయల విలువగల కళ్యాణలక్ష్మీ షాధిముబారక్ చెక్కులను జగిత్యాల పట్టణ గీతా భవన్ లో పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరికి సంక్షేమ దిశగా ముఖ్యమంత్రి కార్యక్రమాలు చేపట్టారని రైతుల కోసం24 గంటల కరెంట్ మిషన్ కాకతీయ రైతు బీమా రైతుబంధు ఏర్పాటు తూములు ఏర్పాటు కాళేశ్వరం ప్రాజెక్టు నకిలీ విత్తనాలు అరికట్టడం అనేక కార్యక్రమాలు చేపట్టారని రైతుల అభివృద్ధి ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగిత్యాలను జిల్లాగా చేశారని మెడికల్ కాలేజితో పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు జగిత్యాల జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు తోట మల్లికార్జున్ క్యాదాసు నవీన్ పంబాల రాంకుమార్ కోరే గంగమల్లు బొడ్ల జగదీష్ రాజియుద్దీన్ కో-ఆప్షన్ రియాజ్ మామా నాయకులు ముఖీమ్ కూతురు శేఖర్ దుమాల రాజ్ కుమార్ కత్రోజ్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎంపీ రాక

వలిగొండ ప్రజా ప్రతినిధి మండల పరిధిలోని రేడ్ల రేపాక,టేకులసోమరం గ్రామలలో బుధవారం రోజన పలు బీటీరోడ్ల శంకుస్థాపన కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# సిఎంఆర్ఎఫ్ పేదల పాలిట పెన్నిధి: వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్





వికారాబాద్ బ్యూరో 21 సెప్టెంబర్ ప్రజాపాలన : సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట పెన్నిధి అని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కొనియాడారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో మోమిన్ పేట్ మండలానికి చెందిన లబ్దిదారులకు మోమిన్పేట్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.వెంకట్ ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ జబ్బులతో బాధపడుతున్న బాధితులకు కొండంత అండగా ఆర్థిక సహకారం అందుతుందని పేర్కొన్నారు. బాధితులు తమ జబ్బులను నయం చేసుకొని కుటుంబ ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడాలని హితవు పలికారు. మండల అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని ప్రజలకు కు ఏ ఆపద వచ్చినా ఆదుకొనుటకు ముందుంటానని తెలిపారు. మండల అధ్యక్ష పదవి చేపట్టిన మొదటిసారి లబ్ధిదారులకు చెక్కులను అందజేయడంతోనే పార్టీ పరంగా బాధ్యతలు నిర్వహించినందుకు సంతోషంగా ఉందన్నారు. మేకవనంపల్లి గ్రామానికి చెందిన మాణయ్య, కోలుకుంద గ్రామానికి చెందిన కె.ప్రభాకర్, చంద్రాయన్పల్లి గ్రామానికి చెందిన హెచ్.యాదమ్మ, వెల్చాల్ గ్రామానికి చెందిన ఎం.విఠల్, చక్రంపల్లి గ్రామానికి చెందిన కె.మల్లమ్మ, మోమిన్పేట్ గ్రామానికి చెందిన టి.బాలమణి, రాంనాథ్ గుడుపల్లి గ్రామానికి చెందిన కె.మంజులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశామన్నారు. అనంతరం కొత్తగా ఎన్నుకోబడిన మండల, పట్టణ అధ్యక్షులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి: టీఎస్ యుటిఎఫ్ డిమాండ్

బోనకల్ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుర్గ భవాని మంగళవారం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బోనకల్ లో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2018 లో నియమించబడిన ఉపాధ్యాయులకు పి ఆర్ సి అమలులో జరుగుతున్న నష్టాన్ని నివారించేందుకు ఇంక్రిమెంట్సు మంజూరు చేయాలని కేర్ టేకర్స్ ను నియమించాలని పార్టి స్కేల్స్ మంజూరు చేయాలని గురుకుల పాఠశాల లను తెరిచేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కె.రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, ఉపాధ్యక్షులు చంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షురాలు పి.సుశీల, పి.గోపాల్ రావు, బి.ప్రీతమ్, చిన్న రంగారావు పివి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కరోనా వ్యాక్సిన్ తీసుకోవాలి: కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి



వేడిపల్లి, సెప్టెంబర్21 (ప్రజాపాలన ప్రతినిధి) :కరోనా వైరస్ ను నివారించడానికి ప్రతి ఒక్కరూ కరోనా వ్యాక్సిన్ తీసుకోవాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి సూచించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఎస్ టి ఓ, విద్యుత్ కార్యాలయాల్లో మరియు బుద్ధానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కరోనా వ్యాక్సినేషన్ కేంద్రాలను కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మారి కరోనా నియంత్రణకు టీకా తప్పనిసరి కావున అందరు మొదటి మరియు రెండవ డోసు కరోనా టీకా వేయించుకోగలరనీ, ఇంకెవరైనా తీసుకోవాల్సినవారుంటే తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఈ నెల 27న తలపెట్టిన భారత్ బంద్ ను జయప్రదం చేయండి

### ఏ ఐ సి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణ



బెల్లంపల్లి సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: దేశంలోని అన్ని వర్గాల ప్రజలపై ఉక్కుపాదం మోపుతూ ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఈ నెల 27న జరుగు భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ఏ ఐ సి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలపై ఉక్కుపాదం మోపుతూ, ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తూ సింగరేణి, రైల్వే, విద్యుత్, విమానాశ్రయాలు, ఎల్ఐసి, బ్యాంకింగ్, ఆర్టీసీ, వంటి సంస్థలను ప్రైవేటు పరం చేయడానికి, ఎన్నో పరిశ్రమలను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయాలని, చూస్తున్న ఈ ప్రభుత్వాలకు వేరే గంగా పోరాడాలని అని ఆయన అన్నారు. ప్రజల సొమ్ము లక్షల కోట్ల రూపాయలను దోచి పెట్టాలని కార్పొరేట్ ఘటన పేరుతో ప్రైవేటు వారికి అప్పగించాలని చూస్తున్న కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ విధానాలను కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మేధావులు, కళాకారులు, కవులు, మహిళలు, యువకులు, తెలంగాణ రాష్ట్రంలోని 19 రాజకీయ పార్టీలు,వాటి యూనియన్లు, రైతు సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వెంటనే ఈ పద్ధతులను విరమించుకోవాలని కోరుతూ ఈనెల 27 నాడు జరుగు భారత్ బంద్ లో పాల్గొనాలని కార్మికవర్గానికి, రైతాంగానికి, విద్యా, వ్యాపార, వాణిజ్య, స్వచ్ఛంద సంస్థలకు సింగరేణి కార్మికులకు మరియు అసంఘటిత కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్బని రాజేంద్ర ప్రసాద్, కొండ శ్రీనివాస్, పసుపులేటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలి



ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి : సోమవారం రోజు ఇబ్రహీంపట్నం మండల టిఆర్ఎస్ పార్టీ నూతనంగా ఎన్నుకోబడిన పార్టీ మండల అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి తెరాస రాష్ట్ర యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ ని మర్యాదగా పూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.మా పై నమ్మకంతో మండల అధ్యక్ష కార్యదర్శులు నియమించినందుకు స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి,తెరాస రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలపడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులను తెరాస రాష్ట్ర యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటీ ),ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి కృపేష్ వారిని ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది.. ఈ సందర్భంగా గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ బలోపేతం తో పాటు నిరంతరం కార్యకర్తలకు అందుబాటు ఉంటూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలో కు తీస్కొని వేలాలి అని మరియు పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వైస్ ఎంపీపీ మంచి రెడ్డి ప్రతాప్ రెడ్డి,ఎంపీటీసీ ఫోరం ఏనుగు భారత్ రెడ్డి,జంగయ్య,తెరాస నాయకులు మంకాల దాస్, %ు=ాం% జిల్లా నాయకులు నిట్టు జగదీశ్వర్,చెరుకూరి రవీందర్,సర్పంచ్ చిలకల బుగ్గ రాములు,మాజీ సర్పంచ్ దొడ్డి బీరప్ప,వీరయ్య,నిమ్మల ప్రసాద్ గౌడ్, దొండ మనీష్ రెడ్డి,యాదగిరి, ఆంజనేయులు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచాల మండలం నోముల గ్రామంలో నూతన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి : మంచాల మండలం నోముల గ్రామంలో నూతన టిఆర్ఎస్ గ్రామ అధ్యక్ష కార్యదర్శుల నియామక ఎన్నికలు జరుగగా అధ్యక్షులు బత్తుల కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు, పల్లాటి సుధాకర్, ప్రధాన కార్యదర్శి గంటే హనుమంతు ముదిరాజ్, కోశాధికారి, కసరమోని యాదగిరి, సంయుక్త కార్యదర్శి ఐతరాజు శ్రీకాంత్ తదితరులు ఎన్నికైనారు . ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు మాకు బాధ్య తలు అప్పగించినందుకు మండల పార్టీ నాయకుల ఆదేశాల మేరకు శక్తివంచన లేకుండా పని చేస్తామని వారు తెలిపారు. ఈసందర్భంగా ఎన్నికకు సహకరించిన న సీనియర్ నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణ తెరాస బిసి, ఎస్ సి విభాగం అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక



బెల్లంపల్లి సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల నిర్వహించిన తెరాస సంస్థాగత ఎన్నికల్లో బెల్లంపల్లి పట్టణం బీసి మరియు ఎస్సీ విభాగాల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు.మంగళవారం నాడు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మరియు పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ ఆదేశాల మేరకు టీ ఆర్ ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా పార్టీ ఆదేశానుసారం పనిచేస్తున్న దాసరి రమేష్, ను బీసీ విభాగం అధ్యక్షునిగా దామెర కిరణ్ లను ,ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా కార్యకర్తల ఇష్టం మేరకు పట్టణ అధ్యక్షులుగా నియమించినట్లు ఆయన తెలిపారు. పట్టణంలో సంస్థాగతంగా తెరాస పార్టీ కమిటీలకు ఎన్నికైన కార్యకర్తలందరూ రూ అంకిత భావంతో పనిచేస్తూ బెల్లంపల్లిలో తెరాస పార్టీ బలోపేతానికి కంకణ బద్ధులై పనిచేస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆరెస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డు నారయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ ,టిఆర్ ఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్, కన్నపెల్లి జడ్పీ టిసి సత్యనారాయణ, బెల్లంపల్లి నియోజకవర్గ యూత్ నూతన అధ్యక్షుడు జి, మహేష్ గౌడ్, మరియు టీఆర్ఎస్ సినీయర్ నాయకులు భీమాగౌడ్ ,శ్రీ ధర్,తడక రవి,కాంపెల్లి రాజం, తదితరులు పాల్గొన్నారు.

## సిర్లహిల్స్ కాలనీలో గణనాథుని లడ్డు 67,000రూ. లకు కైవసం చేసుకున్నారు



బాలాపూర్:సెప్టెంబర్21,ప్రజాపాలన ప్రతినిధి : హిందూసంప్రదాయాలను కనుమరుగవుతున్న సందర్భంలో వినాయక చవితి వల్ల హిందువులందరూ మేల్ కొంటున్నారని స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి పేర్కొన్నారు. మీర్ పేట్ కార్పొరేషన్ 27 డివిజన్లో సిర్ల హిల్స్ లో బాల గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కమిటీ హాల్ లో ఏర్పాటుచేసిన గణేషు లడ్డూ వేలం పాట 67.000 వేల రూపాయలకు కైవసం చేసుకున్న ఎర్రగడ్డ రమేష్ కృష్ణవేణి దంపతులు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి చేతుల మీదుగా వారికి లడ్డును అందజేశారు. స్థానిక కార్పోరేటర్ మాట్లాడుతూ..... హిందూ సాంప్రదాయలను కనుమరుగవుతున్న సందర్భంలో ఈ వినాయక చవితి వల్ల హిందువులందరూ మేల్కొని ఎంతో ఘనంగా గణనాథుని పవిత్రంగా నవరాత్రులు పూజలు నిర్వహించారు. బాల గణేశ్ ఉత్సవ సమితి సభ్యులకు వారికి సహకరించిన కాలనీవాసులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. లడ్డు కైవసం చేసుకున్న దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.. జై బోలో గణేష్ మహారాజ్ కి జై.. భారత్ మాతాకీ జై. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు మహిళామణులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ గణనాధుని లడ్డును రత్లవత్ బ్రదర్స్(1.25) దక్కించుకున్నారు



బాలాపూర్:సెప్టెంబర్21,ప్రజాపాలన (ప్రతినిధి): చింతలకుంట లో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని నవరాత్రులు భక్తిశ్రద్ధలతో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు అందరూ కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తగణం వీడ్కోలు ఘట్టన్నాని చరవాణి లో బంధ్నుండగా తల్లి ఒడికి తరలుతున్న సందర్భంలో లడ్డు వేలం పాట లో పాల్గొన్నారు. మీర్ పేట్ కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో ఆ గణనాథుని లడ్డు వేలం పాటలో పోటీపోటీగా రత్లవత్ రాజు వారి అన్న తనయులు అయినటువంటి బ్రదర్స్ ఒక లక్షా 25 వేల ఒక్క రూపాయికు పవిత్రమైన లడ్డు ను కైవసం చేసుకున్నారు. గత 2019 సం.లో సుభాన్ నాయక్ 60 వేలకు దక్కించుకున్నారు. ఈ ఏడాది వేలం పాటలు లడ్డు (1,25,001) పోటాపోటీగా లడ్డును దక్కించుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ.... ఈ ఏడాది లడ్డు ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారికి బహుమానంగా ఇచ్చిన కిరణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి శాలువాతో సన్మానించి లడ్డు ప్రసాదాన్ని రత్లవత్ బ్రదర్స్ కు అందజేశారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారికి పూర్తి సహకారాలు అందించిన సాయిబాబా, కిషోర్, రాజేష్ వారి మిత్రులు అందించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాలనీవాసులు, చింతలకుంట ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించిన ఆల్ఫా హొటల్ యాజమాన్యం




మధిర ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 21: ప్రముఖ బిర్యాని హొటల్ ఆల్ఫా యాజమానులు ..అక్బర్ భాయ్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఆకలితో ఉన్నవారికి అన్నార్తులకు ఆత్కూరు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భోజనం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అక్బర్ భాయ్ మాట్లాడుతూ పుట్టినరోజు నాడు ఎన్నో ఖర్చులు మరెన్నో ఆర్భాటాలు చేస్తూ ఉంటారు. కానీ నలుగురి ఆకలి తీర్చడం లోనే అసలైన సంతృప్తి ఉందని ఆల్ఫా హొటల్ యాజమాన్యం తెలియజేశారు.కార్యక్రమంలో మధిర రెస్క్యూ టీం చైర్మన్ .దోర్నాల రామకృష్ణ మిస్సి పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 22, సెప్టెంబరు 2021

# ఈ 'న్యాయం' దిక్కూమొక్కూ లేని వారికేనా?

హైదరాబాద్ లోని సింగరేణి బస్తీలో ఈ నెల 9వ తేదీన ఆరేళ్ళ పాప అత్యాచారం, హత్యకి గురయిన సంఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేసింది. కొన్ని నెలల క్రితం ఖమ్మంలో, ఇంట్లో పని చేసే బాలిక మీద జరిగిన హత్యాచారం, అంతకుముందు లాక్‌డౌన్ సమయంలో అమీన్‌పూర్ లోని అనాథ బాలల ఆశ్రమంలో పన్నెండేళ్ల బాలిక లైంగిక దోపిడీ వల్ల చనిపోవడం, మొన్నటికి మొన్న గాంధీ ఆసు పత్రిలో జరిగిన అత్యాచారం అన్నీ కూడా అణగారిన కులాల, వర్గాల బాలికలు, స్త్రీలపై జరిగినవే. ఈ దురాగతాల్లో చాలావరకు తెలిసినవాళ్ళు, బాధితులను సంరక్షించాల్సిన వ్యక్తులు చేసినవే. రోజురోజుకీ పెరుగుతున్న ఈ దుర్మార్గాలను గమనిస్తే బాలికలు, స్త్రీలు, మరీ ముఖ్యంగా అణగారిన సమూహాల వారిపై లైంగికహింస జరుగుతోందని అర్థమవుతోంది. నిత్యం జరుగుతున్న ఈ హింసా రిరంసను మన ప్రభుత్వం, పోలీసు, అధికార వ్యవస్థలు పట్టించుకుంటు న్నాయా? అసలు వీటిని లా అండ్ ఆర్డర్ సమస్యగా తీసుకుంటున్నాయా? అనే బలమయిన అనుమానాలను ప్రజల్లో కలుగజేస్తున్నాయి. అవి, అనేక నిరసనలకు దారితీశాయి, తీస్తున్నాయి. స్త్రీలపై హింసాత్మక సంఘటనలు అవి కుటుంబహింస కావచ్చు, అత్యాచారాలు కావచ్చు. దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో కూడా తెలంగాణ లోనే ఎక్కువని జాతీయ నేర నమోదు శాఖ లెక్కలు తెలుపుతున్నాయి. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల శాతం కూడా ఎక్కువే. ఈ రెండూ, స్త్రీల రెండవశ్రేణి పరిస్థితిని సూచించడవే కాకుండా, వారిపై జరుగుతున్న హింస పట్ల ఉన్న రాజకీయ అప్రాధాన్యతను తెలుపుతున్నాయి. ప్రభుత్వ పరంగా 'షి టీములు', 'భరోసా సెంటర్లు', 'సఖి సెంటర్లు' ఎన్ని పెట్టినా హింసకు ప్రధానంగా మూలమయిన పితృస్వామ్య భావజాలాన్ని పాలకపార్టీ ద్వారా పెంచి పోషిస్తున్నప్పుడు దానికి ప్రోత్సాహమే కలుగుతుంది గానీ తగ్గే మార్గాలుండవు. 2019 వరకూ మంత్రివర్గంలో స్త్రీలు లేరు. ఉన్నత న్యాయస్థానం అక్షింతలు వేసేవరకూ మహిళా కమిషన్‌కు చైర్‌పర్సన్‌ను నియమించలేదు. ఏ వేదిక చూసినా కేవలం పురుషులే కనిపిస్తారు. ఇక గత రెండేళ్లలో కొవిడ్ పుణ్యమా అని పెరిగిన పేదరికం, నిరుద్యోగం, అవకాశాలు లేకపోవటం వల్ల జరిగిన అనర్థాలు మామూలు కావు. వాటిల్లో స్త్రీలపై పెరిగిన హింస ప్రధానమయింది. వీటన్నింటి మధ్యలో తెలంగాణ పోలీసులు 2019లో దిశ అనే హైదరాబాద్ యువతిపై జరిగిన హత్యాచారం తర్వాత ముద్దాయిలను ఎన్‌కౌంటర్ పేరుతో తుపాకులతో కాల్చి చంపారు. తద్వారా స్త్రీలు, బాలికలపై జరిగే హింసకి సంబంధించిన న్యాయపాలనలో చట్టాలు, న్యాయవ్యవస్థకు అతీతంగా 'సత్వరన్యాయం' అనే ప్రక్రియను ప్రారంభించారు. ప్రతిరోజూ ఆగకుండా జరిగే లైంగిక హింసాఘటనల్లో 99.99 శాతం సంఘటనల్ని ఎవరూ పట్టించుకోరు. నిందితుల్లో తండ్రులు, మామలు, బాబాయిలు, ఇరుగుపొరుగువాళ్ళు, హాస్టల్ వార్డెన్లు, డాక్టర్లు.. ఇలా చాలామందే తెలిసినవాళు ఉంటారు. బాధితులు చాలావరకు బతికి బట్టకడతారు కూడా. దిశ సంఘటనలో, ఆ యువతి చనిపోవడం, మధ్యతరగతి అగ్రకులానికి చెందిన పెళ్లి కాని అందమైన యువతి కావడం వల్ల కావచ్చు, లేదా మన సమాజంలో అత్యాచారమంటే అపరిచిత చిల్లర యువకులు పెళ్లి కాని యుక్తవయసు అమ్మాయిల శీలాన్ని హరించడం అనే భావనకు ఉన్న బలం వల్ల కావచ్చు, నిందితులు దిక్కూ మొక్కూ లేని వారవడం కావచ్చు, వారిని భౌతికంగా మట్టుపెట్టడం ద్వారానే లైంగికదాడులు ఆగుతాయనే భ్రమకు జనాభిప్రాయం లోనయింది. దిశ తల్లి ఫోన్ చేస్తే పట్టించుకోని పోలీసు వ్యవస్థకు తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి వారిని మట్టుబెట్టడం మంచిమార్గంగా కన్పించింది. ఈ ఒక్క చర్యతో జీరోల నుంచి హీరోలయ్యారు మన పోలీసులు. హ్రస్వదృష్టితో మాత్రమే చూసే దేశవ్యాప్త జనాభిప్రాయానికి 'హైదరాబాద్ ఎన్‌కౌంటర్' ఒక స్లోగన్‌గా మారింది. దురదృష్టవశాత్తు ఆ నలుగురినీ చంపడంతో ఆగిపోతాయని అందరూ భావించిన లైంగికదాడులు మాత్రం ఆగలేదు. తండ్రుల దగ్గరి నుంచి అపరిచితుల వరకూ స్త్రీలు, బాలికల మీద ఈ దాడులు చేస్తూనే ఉన్నారు. సింగరేణి కాలనీ సంఘటన ఇలా ఇరుగుపొరుగు మగవాళ్ళు చేసిన దాడుల్లో ఒకటి. ఆరేళ్ళపాప చనిపోవడంతో మీడియా నుంచి ప్రజాసంఘాల వరకూ, పవన్ కళ్యాణ్ నుంచి షర్మిల వరకూ అందరూ దీన్ని ఒక ప్రభుత్వ వైఫల్యంగా చూశారు. దాంతో ప్రభుత్వానికి అదొక 'పరువు' సమస్యగా పరిణమించింది. ఎన్‌కౌంటర్ చేసేస్తామని టిఆర్ఎస్ మంత్రి మల్లారెడ్డి, ఆయనకు తీసిపోకుండా ప్రతిపక్ష నాయకుడు రేవంత్‌రెడ్డి ఉన్మాదంతో ఊగిపోయారు. పబ్లిక్‌గా ఉరి తీయాలని, ఎన్‌కౌంటర్ చేయాలని కొన్ని సంఘాలు బానర్లు కూడా పెట్టుకున్నాయి. ట్విటర్‌లో కూడా అనేక మంది ఇలాగే వీరంగం చేశారు. ఎన్‌కౌంటర్ చేయడం చట్టరీత్యా జరగకూడదని, ఇటువంటి కోరికలు చట్టరాహిత్యాన్ని డిమాండు చేస్తున్నాయనే స్పృహ పూర్తిగా కరువయింది. అయితే ఇక్కడ ప్రభుత్వానికి చిన్న సమస్య ఎదురయింది. దిశ కేసులో నిందితులను నిజంగానే ఎన్‌కౌంటర్‌లో చంపారా అన్న విషయాన్ని నిర్ధారణ చేసుకోవడానికి జస్టిస్ వి.ఎస్. సిర్పూర్కర్ నేతృత్వంలో సుప్రీంకోర్టు నియమించిన జ్యుడీషియల్ కమిషన్ గత నెల రోజులుగా తెలంగాణ హైకోర్టు ప్రాంగణంలోనే విచారణ సాగిస్తోంది. 1970లలో ఎమర్జెన్సీ సమయంలో జరిగిన ఎన్‌కౌంటర్లపై వేసిన భార్గవ కమిషన్, 1996 లో జాతీయ మానవహక్కుల కమిషన్ అప్పటి ఎన్‌కౌంటర్లపై జరిపిన విచారణ తర్వాత సుప్రీంకోర్టు ఒక తెలుగురాష్ట్రంలో ఎన్‌కౌంటర్లపై వేసిన కమిషన్ ఇదే. దీని ముందు హాజరయిన పోలీసులు చెప్పేదానికి, రికార్డులో ఉన్నదానికి పొంతన కరువయిందని వైర్, టైమ్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలు క్రమం తప్పకుండా రిపోర్టు చేస్తున్నాయి. ఇలా దిశ కేసులో జరిపిన 'సత్వరన్యాయం'పై విచారణ జరుగుతుండడంతో సింగరేణి నిందితుడు రాజును శిక్షించి జనాభిప్రాయం కోరుతున్న రీతిలో అదే సత్వరన్యాయం అందించడం ప్రభుత్వానికి కష్టతరమయిపోయింది. అందుకే రాజు 'ఆత్మహత్య' పేరుతో రైలుపట్టాల మీద తేలాడు. ఆ వెంటనే పోస్టుమార్టం, శవదహనం కూడా ఎవరో వెంటబడినట్లు త్వరత్వరగా జరిగిపోయాయి. ఇలా సింగరేణి చిన్నారికి సైతం దిశకు జరిగిన 'న్యాయం', కొద్దిపాటి మార్పులతో లభించింది. జనాభిప్రాయానికి సత్వరన్యాయం పేరుతో కోరుకున్న ప్రతీకారం లభించగా ప్రభుత్వానికి పరువు కూడా దక్కింది. అయితే కొన్ని ప్రశ్నలు మాత్రం మిగిలిపోయాయి. దిశ కేసులో 'సత్వరన్యాయం' ఇవ్వని ఫలితాలు సింగరేణి చిన్నారి కేసులో జరిగిన సత్వరన్యాయం ఇస్తుందా? పలుకుబడి, పరువు, ప్రతిష్ఠ ఉన్న మగాళ్లు లైంగికదాడులకు పాల్పడినప్పుడు కూడా 'సత్వరన్యాయం' అమలు జరుగుతుందా? లేక ఇదంతా దిక్కూమొక్కూ లేని యువకులకు మాత్రమే పరిమితమయిందా? ఇలా న్యాయ వ్యవస్థ బయట 'సత్వర న్యాయం' అమలవుతున్నప్పుడు, పకడ్బందీగా మందీమార్బలంతో నేర విచారణ చేయడానికి ఏర్పాటుచేసిన పోలీసు డిపార్టుమెంటులు, న్యాయవ్యవస్థలు, నేరస్థులకు జైళ్లు ఎందుకున్నట్లు? అసలు ప్రజాప్రతినిధులే ఎన్‌కౌంటర్ డిమాండ్లు చేస్తుంటే, న్యాయస్థానం వారిని హెచ్చరించకుండా ఎందుకు కళ్ళుమూసుకు కూర్చుంది? పౌర హక్కుల సంస్థలు, మహిళాసంఘాలు ఈ విషయాన్ని ఉన్నత న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లినా కూడా ఎందుకు స్పందించలేదు? శతాబ్దాల మథనంతో నిర్మింపబడుతూ వచ్చిన ఆధునిక, రాజ్యాంగబద్ధ వ్యవస్థను ఈ సత్వర న్యాయం పేరుతో నీరుకార్చడం ఏ రకమయిన సమాజానికి, ప్రజాస్వామ్యానికి దారితీస్తోంది? క్రిమినల్ కోర్టుల్లో ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల గురించి, వాటిని నింపడంలో ప్రభుత్వం కనపరుస్తున్న తీవ్ర అలసత్వం గురించి మూడు రోజుల క్రితం తెలంగాణ హైకోర్టు ప్రశ్నించింది. అనేక మహిళా కోర్టుల్లో, పోక్సో కోర్టుల్లో పూర్తిస్థాయి జడ్జీలు లేరు. కోర్టుల కెళ్లే స్త్రీలు న్యాయం కోసం సంవత్సరాలు వేచిచూడాలని అందరికీ తెలిసిందే. కోర్టులు, పోలీసుస్టేషన్లను బలపరిచి స్త్రీలపై నేరాల విచారణ సమర్థంగా జరిగేటట్లు చూడడం, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను సిద్ధపరచడం వెంటనే చేపట్టాల్సిన చర్యలు. స్త్రీలపై, బాలికలపై జరిగే లైంగిక హింసను ఎదుర్కోవడానికి సమర్థమయిన విచారణ, త్వరితగతిన నేరస్థులకు శిక్షలు పడేటట్లు చూడడం మాత్రమే దీనికి తగిన పరిష్కారం తప్ప ఇలా సత్వరన్యాయం పేరుతో అనాలోచిత చర్యలకు పాల్పడటం సరికాదు!

## అక్షర సమరం

కొన్ని అక్షరాలు
ఆభరణాలు తగిలించుకుని
హడావిడి చేస్తుంటాయి
ప్రశంసల కోసం

కొన్ని అక్షరాలు
భజన, కీర్తనలను స్తుతిస్తూ
హంగామా చేస్తుంటాయి
ప్రముఖుల దృష్టి కోసం

కొన్ని అక్షరాలు
అత్తర్లు పూసుకుని
ముస్తాబవుతుంటాయి
పురస్కారాల కోసం

కొన్ని అక్షరాలు
వర్ణాలు అద్దుకుని
సిద్ధమవుతుంటాయి
శాలువాల కోసం

కొన్ని అక్షరాలు
సిజేరియన్ తో బైటకొచ్చి
సీతాకోక చిలుకల్లా
తళుకులు చూపుతుంటాయి

కొన్ని అక్షరాలు మాత్రం
ప్రసవ వేదనతో జనించి
మట్టివాసనతో పరిమళించి
సమ సమాజ స్థాపనకై
ఒంటరి పోరాటం చేస్తూనే ఉంటాయి.

# మరో నాటోగా క్వాడ్ కూటమి

ప్రపంచంలో వివిధ దేశాల ప్రభుత్వాలు మారినా ప్రభుత్వాధినేతల మధ్య సంబంధాలు, విదేశీ నీతి పెద్దగా మారే అవకాశాలు లేవు. అయితే మారిన అంతర్జాతీయ పరిణామాలు తప్పకుండా చర్చించే అంశాలపై ప్రభావం చూపుతాయి. ఈ నేపథ్యంలో నరేంద్రమోదీ సెప్టెంబర్ 22-27 తేదీల మధ్య జరుపుతున్న మరో చరిత్రాత్మక అమెరికా పర్యటనకు కీలక ప్రాధాన్యం ఉన్నది. ఏడేళ్ల క్రితం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచీ ప్రధానమంత్రి అమెరికా సందర్శించడం ఇది ఐదోసారి. వెళ్లిన ప్రతిసారీ ఆయనకు అక్కడి ప్రజలు, భారతీయులే కాదు, అధికార ప్రతిపక్ష నేతలు కూడ నీరాజనాలు పట్టారు. 2019 సెప్టెంబర్‌లో హ్యూస్టన్‌లో జరిగిన హౌడీ మోదీ సదస్సులో అప్పటి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో పాటు అనేకమంది కాంగ్రెస్, రిపబ్లిక్ నేతలు హాజరై ఆయనకు ఘనస్వాగతం పలకడం మోదీకి ఆ దేశంలో ఉన్న జనాదరణకు సంకేతం. ఇప్పుడు అమెరికాలో ప్రభుత్వం మారిన తర్వాత కూడా మోదీ పర్యటన గతంలో మాదిరే అక్కడి ప్రజల్లో ఆసక్తిని రేకెత్తించడంలో ఆశ్చర్యం లేదు. గత జనవరిలో అధ్యక్షుడు జో బైడెన్ అధికారం చేపట్టిన తర్వాత మోదీ ఆయనను కలుసుకోబోవడం ఇదే మొదటిసారి. 2020 నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికల్లో బైడెన్ గెలిచిన తర్వాత మోదీ ఆయనను అభినందించారు, ఆ తర్వాత ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం, కొవిడ్‌పై పోరుకు సంబంధించి రెండుసార్లు ఫోన్‌లో సంభాషించారు. ప్రస్తుతం బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ అమెరికాలో పర్యటిస్తున్నారు. మోదీ ఆయనతో కూడా కీలక చర్చలు జరిపే అవకాశం ఉన్నదిమోదీ అమెరికా పర్యటన, ఈ సందర్భంగా వివిధ దేశాధినేతలతో చర్చించనుండడం ప్రపంచ రాజకీయాల్లో ఆయన ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది. మోదీ పర్యటనకు ముందే అమెరికా దౌత్యవేత్త జాన్ కెర్రీ, రక్షణ మంత్రి లాయిడ్ జె ఆస్టిన్, విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ వేర్వేరుగా భారతదేశం వచ్చి అనేక కీలక అంశాలపై చర్చించి వెళ్లారు. 22న మోదీ వాషింగ్టన్‌లో అడుగుపెట్టిన రోజు నుంచీ ఒక్కక్షణం తీరిక లేకుండా సమావేశాలు పెట్టుకున్నారు. భారతీయ సంతతికి చెందిన అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్, ఆపిల్ సంస్థ అధిపతి టిం కుక్‌తో సహా ఉన్నతస్థాయి వ్యాపారవేత్తలతో కూడా ఆయన సమావేశమవుతున్నారు. ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీలో సైతం ఆయన ప్రసంగించనున్నారు. అలా ప్రసంగించడం ఇది నాలుగోసారి కాగా, ఈసారి మొట్టమొదటి వక్తగా మోదీకి బృహత్తర అవకాశం లభించింది..మోదీ అమెరికా దేశాధినేతలతో మాత్రమే కాకుండా ఆస్ట్రేలియా ప్రధానమంత్రి స్కాట్ మారిసన్, జపాన్ ప్రధానమంత్రి యోషిహిడే సుగాలతో కూడా ద్వైపాక్షిక చర్చలు జరుపనున్నారు. అఫ్ఘానిస్తాన్ పరిణామాలు, చైనా విస్తరణవాదం నేపథ్యంలో క్వాడ్ పేరిట ఈ నాలుగు దేశాలు ఏర్పరచుకున్న కూటమి నేతలు జో బైడెన్ ఆహ్వానం మేరకు వైట్‌హౌస్‌లో జరుపుతున్న ముఖాముఖి సమావేశానికి ఎంతో ప్రాముఖ్యం ఉన్నది. సైబర్, మారిటైమ్ రక్షణ, అంతర్జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలతో పాటు భారతదేశంలో వందకోట్ల కొవిడ్ వాక్సిన్‌లను ఉత్పత్తి చేయాలన్న అంశంపై క్వాడ్‌లో చర్చించనున్నారు. గత మార్చిలో జరిగిన క్వాడ్ సమావేశంలో ఈ నాలుగు దేశాలు భారత్%-- %పసిఫిక్ ప్రాంతంలో చైనా విస్తరణను చర్చించాయి. అమెరికా సైన్యాలు ఉపసంహరించుకున్న తర్వాత అఫ్ఘానిస్థాన్‌ను తాలిబాన్లు స్వాధీనపరుచుకోవడం కూడా ఈసారి చర్చకు రానున్నది. క్వాడ్ సమావేశానికి బైడెన్-, హారిస్ పరిపాలనా యంత్రాంగం కీలక ప్రాధాన్యతనిస్తున్నదని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ ఇప్పటికే ప్రకటించారు. ఈ సమావేశం చరిత్రాత్మకమైనదని, భారత్, జపాన్, అమెరికా దేశాధినేతలతో జరిగే చర్చల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని ఆస్ట్రేలియా ప్రధానమంత్రి మారిసన్ కూడా ప్రకటన చేశారు. నిజానికి మోదీ అమెరికా పర్యటనకు ముందే భారత్,- ఆస్ట్రేలియా మంత్రిత్వస్థాయిలో చర్చలు జరిపాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగమంత్రి జయశంకర్ ఆస్ట్రేలియా రక్షణ, విదేశాంగమంత్రులతో చర్చలు జరిపారు. అఫ్ఘానిస్థాన్‌లో దీర్ఘకాల శాంతి, సుస్థిరత ఏర్పడేందుకు వీలుగా ఒక విశాల ప్రాతిపదిక గల, అందరికీ భాగస్వామ్యం ఏర్పర్చగల ప్రభుత్వం ఉండాలని, అక్కడి మహిళలకు, పిల్లలకు రక్షణతో పాటు ప్రజాజీవనంలో పాల్గొనే అవకాశం ఉండాలని, ఈ రెండు దేశాల మంత్రులు కలిసికట్టుగా ప్రకటన చేశారు.మారుతున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో క్వాడ్‌కు ఎంతో ప్రాధాన్యం ఉన్నది. ఒక దేశం ఆర్థికంగా బలోపేతమై విస్తరిస్తూ పోతూ, దేశాలను స్వాధీనం చేసుకుంటూ పోయినా, ఉగ్రవాద శక్తులకు ప్రోత్సాహం కల్పించినా ఇతర దేశాలు మౌనంగా ఉండవనే సందేశాన్ని క్వాడ్ ప్రపంచానికి ఇచ్చింది. 2004లో బంగాళాఖాతంలో సునామీ తర్వాత ఏర్పడ్డ ఈ



నాలుగు దేశాల స్నేహం 2007లో జపాన్ ప్రధాని షింజో అబే చొరవతో ఒక కూటమిగా అవతరించింది. 2017లో మనీలాలోని ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంలో డోనాల్డ్ ట్రంప్, షింజో అబే, మాల్కం ట్రంబెల్, నరేంద్రమోదీ కలిసికట్టుగా క్వాడ్ కూటమిని ఏర్పర్చుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో ఈ దేశాలన్నిటితో బలమైన సంబంధాలు ఏర్పడ్డాయి. ఇవాళ రష్యాతో పాటు అమెరికా కూడా భారత్‌కు ఒక బలమైన రక్షణ భాగస్వామి. అమెరికాతో సైనిక విన్యాసాలు మాత్రమే కాక కలిసికట్టుగా రక్షణ ఉత్పత్తి, పరిశోధన, అభివృద్ధికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. భవిష్యత్‌లో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ మరో నాటోగా బలమైన శక్తిగా మారేందుకు రంగం సిద్ధమైంది. నిజానికి అఫ్ఘానిస్థాన్‌లో ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వాలకు భారత్ ఎప్పుడూ మద్దతునిస్తోంది. ఆ దేశంలో 300 కోట్ల డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టి 400 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహాయం చేసింది. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబాన్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కూడా స్నేహహస్తం చాచింది. అక్కడ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను సాగిస్తే భారత్ వ్యతిరేకించాల్సింది ఏమీ ఉండదు. కాని భారత్‌లో సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రేరేపించి విఫలమైన పాకిస్థాన్ అఫ్ఘాన్‌లో పరిణామాలను తమకు అనుకూలంగా ఉపయోగించుకుని సమస్యలను సృష్టించాలని ప్రయత్నిస్తే భారత ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చోలేదు. అదే సమయంలో తాలిబాన్లతో స్నేహసంబంధాలు పెంచుకుని వారికి నిధులు సరఫరా చేసేందుకు చైనా చేసే ప్రయత్నాలను కూడా భారత్ గమనించక పోలేదు. ఉగ్రవాదులకు పాకిస్థాన్ అడ్డా కావడం, చైనా విస్తరణవాదం, చైనాకు పాకిస్థాన్‌కు మధ్య ఉన్న సంబంధాలు వంటి అంశాలను మొత్తం ప్రపంచం గమనిస్తోంది. అదే సమయంలో అల్ ఖాయిదాకు పాకిస్థాన్ ఇచ్చిన ప్రోద్బలం కూడా ప్రపంచానికి తెలుసు. ఈ నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన, క్వాడ్ దేశాల సమావేశం పాకిస్థాన్‌కు, దాన్ని సమర్థించే శక్తులకూ ముచ్చెమటలు పోయించడంలో ఆశ్చర్యం లేదు. మోదీ ప్రస్తుత పర్యటనతో ప్రపంచ చిత్రపటంలో భారత్ మరింత బలమైన దేశంగా నిలదొక్కుకుంటుందనడంలో సందేహం లేదు.





## ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో నూతన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో నూతన టిఆర్ఎస్ గ్రామ అధ్యక్ష కార్యదర్శుల నియామక ఎన్నికలు జరుగగా అధ్యక్షులు డొంకనిబాలు గౌడ్, ఉపాధ్యక్షుడు మంత్రి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకిల్ల నవీన్ రెడ్డి, కోశాధికారి వినయ్ గౌడ్, సంయుక్త కార్యదర్శి దోర్నాల రాము తదితరులు ఎన్నికైన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు మాకు బాధ్య తలు అప్పగించినందుకు మండల పార్టీ నాయకుల ఆదేశాల మేరకు శక్తివంచన లేకుండా పని చేస్తామని వారు తెలిపారు. ఈసందర్భంగా రాయపోల్ గ్రామ శాఖ అధ్యక్షుడు డొంకని బాలు గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ రాయ పోల్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. టిఆర్ఎస్ రాబోయే రోజుల్లో రాయపోల్ గ్రామం మరింత పుంజుకుంటుందని, తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో మరోసారి పరిపాలనలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ శాశ్వత భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి




మేడిపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ ప్రెస్ క్లబ్ శాశ్వత భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు హబ్సిగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ప్రెస్ క్లబ్ కు శాశ్వత భవన నిర్మాణానికి సిడిపి నిధులు విడుదల చేయిస్తానని తెలిపారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు ఉప్పల్ సర్కిల్ డీసీని కలిసి పక్కా భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతుల వెంకట్రాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి కూకుట్ల నరోత్తం రెడ్డి, కార్యనిర్వాహణ అధ్యక్షులు వేముల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు మాదిరాజ్ సురేష్ కుమార్, ఏవి శ్రీధర్ రావు, కార్యదర్శులు శివాజీ, అశోక్, కోశాధికారి యాదగిరి, ముఖ్య సలహాదారులు చంద్రమౌళి, డి సురేష్, పల్లా మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవిశ్రీ గార్డెన్ లో ఎన్ఎస్వి డిగ్రీ కళాశాల నైపుణ్య శిక్షణ తరగతుల ముగింపు




జగిత్యాల, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13వ తేదీ నుండి 20వ రోజు వరకు గత వారం రోజులుగా ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు వివిధ రకాల నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహించి దేవిశ్రీ గార్డెన్ లో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కరీంనగర్ డిస్టిక్ రిలేషన్షిప్ మేనేజర్ గంగా ప్రసాద్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ మ్యాక్స్ మహేష్, కళాశాల డైరెక్టర్ కడారి మోహన్ రెడ్డి ఉన్నారు. గోపు మునిందర్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నవీన్ రెడ్డి ఆశయ సాధన కనుగుణంగా నూతన ఆలోచనల వైపు అడుగులు వేస్తూ జిల్లాలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఉద్యోగాలు అందించడమే లక్ష్యంగా విద్య తో పాటు అర్థమెటిక్ రీజనింగ్, మహీంద్రా ప్రైడ్ క్లాస్ ప్రోగ్రామ్స్ ని ఫైనలియర్ విద్యార్థుల కు ఉద్యోగాలు అందించడమే అందించడమే లక్ష్యంగా ఈ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండి కష్టపడి చదివి డిగ్రీ చదువును నామమాత్రంగా చదవకుండా నాణ్యమైన విద్యను అందించే కళాశాలలోనే డిగ్రీ పూర్తిచేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, మహీంద్రా ప్రైడ్ క్రాస్ రూమ్ ట్రేడర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సమస్యను ప్రక్కదారి పట్టిస్తున్నాడు: జీవన్‌రెడ్డి



జగిత్యాల: యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు బానిసలుగా మారుతున్నారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని నివారించడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఇంటి పైన జరిగిన దాడిని ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇది ఒక పిరికిపందలు చేసే హీనమైన చర్య అన్నారు. సాయంత్రం అయితే కేటీఆర్ ఎక్కడ ఉంటారో అందరికి తెలుసన్నారు. కేటీఆర్ సమస్యను ప్రక్కదారి పట్టిస్తున్నాడని ఆరోపించారు.

# ముమ్మరంగా వాక్సిన్ డ్రైవ్

### అర్ధరాత్రి గ్రామాలు సందర్శించిన జడ్పీ సీఈఓ అప్పారావు

మధిర సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి: నాలుగు రోజులు ను%శీ%డి మండలంలో జిల్లా వైద్య ఆరోగ్య ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ లింగాల కమలరాజ్ సూచనల మేరకు మండల పరిధిలో ఎంపీడీఓ శ్రీ విజయభాస్కర్ రెడ్డి పిహెచ్సి మాటూరుపేట డా. వెంకటేష్ పిహెచ్సి దెందుకూరు డా. శశిధర్ ఐకేపీ ఎపిఒ రాంబాబు ఐసిడిఎస్ సీడీపీఓ శారదా శాంతి, ఈఒపిఆర్డీ రాజారావు బృందం సంయుక్తంగా గ్రామాల్లో తిరుగుతూ ఇంటింటికి కరోనా వాక్సిన్ డ్రైవ్ చేపడుతున్నారు. ఇందుకు ప్రతి గ్రామ ప్రజా ప్రతి నిధులు సర్పంచ్ లు ఎంపీటీసీలు ఎంపీపీగారు మొండెం లలిత గ్రామాల్లో అందరు ప్రజా ప్రతినిధులు కృషి మరువ లేనిది. పిహెచ్సి దెందుకూరు పిహెచ్సి మాటూరుపేట విభాగం నుండీ ఆరోగ్య పరివేక్ష కులు వి భాస్కర్ రావు ఆర్ సుబ్బలక్ష్మి లంకా కొండయ్య %ఎఐ% మరియరాణి కాంతలీల సిహెచ్ఓ సుభాషిణి టీంలు వారీగా వాక్సిన్ డ్రైవ్ నడిపిస్తునారు. రాత్రి వేళ గ్రామం లో వీధి లైట్ల వద్ద మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేసి కరోనా వాక్సిన్ టార్గెట్ రీచ్ చేస్తున్నారు. అంగన్వాడీ ఐకేపీ జిపి సిబ్బంది ఆశ కార్యకర్త లు ఎఎన్ఎం లు మండలంలో సీనియర్ జిపి సెక్రటరీలు ఆతుకురు శ్రీధర్ రెడ్డి నిదనాపురం హరికుమార్ జూనియర్ జిపి సెక్రటరీలను కలుపుకొని వాక్సిన్ డ్రైవ్ లో చురుకుగా పాల్గొంటున్నారు. బృందాలుగా విడిపోయి వాక్సిన్ డ్రైవ్ విజయవంతం చేస్తున్నారు. ఎంపీడీఓ ఈఒపిఆర్డీ వైద్య సిబ్బంది నిద్రహారాలు మాని టార్గెట్ రీచ్ కు కృషి చేస్తున్నారు. హెల్త్ అసిస్టెంట్ లు వాక్సిన్ ప్రతి గ్రామానికి అవసరాన్ని బట్టి త్వరగా డ%శీ%పు చేస్తున్నారు. ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది ప్రతి గంటకు వాక్సిన్ డోస్ లు నివేదిక జిల్లా కు పంపిస్తున్నారు. గత మూడు రోజులు క్రితం జిల్లాపరిషత్ సీఈఓ అప్పారావు సిరిపురం ఆతుకూరు, దెందుకూరు గ్రామాల్లో పరివేక్షణ చేసి అర్ధరాత్రి సహితం వాక్సిన్ డ్రైవ్ పరిశీలించి ఎఎన్ఎం లు కృషి అభినందనియం అని తెలియజేసినారు. మండలంలో కొన్ని గ్రామాల్లో స్వయానా డా వెంకటేష్ డా శశిధర్ లు ఎఎన్ఎం లకు వాక్సిన్ డ%శీ%పు చేస్తూ కొన్ని చోట్లా కొంత మంది బెడ్ రెస్ట్ లో వున్న వృద్దులకు 80 సంవత్సరాలు పైబడిన వారికీ డాక్టర్స్ బృందం వాక్సిన్ చేయటం అభినందనియం.



## మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం





మల్లాపూర్, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): లయన్స్ క్లబ్ ఆఫ్ మల్లాపూర్, లియో క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మల్లాపూర్ మండలం కుస్థాపూర్ గ్రామంలో ని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జోనల్ చైర్మన్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, సర్పంచ్ సరికేల లక్ష్మి – మహిపాల్ లచే రేకుర్తి (కరీంనగర్) ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించి మొత్తం 150 మంది రోగులను పరీక్షించగా 25 మందికి రోగులకు కంటి ఆపరేషన్ చేసుకోవాల్సిన అవసరం అని తెలుపుతూ వారి ని ఆపరేషన నిమిత్తం రేకర్తి ఉదార కంటి ఆసుపత్రి కి పంపడం జరిగిందని లయన్స్ క్లబ్ ఆఫ్ మల్లాపూర్ అధ్యక్షులు ఏనుగు రాంరెడ్డి తెలిపారు. నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ప్రభాకర్, స్వామి రోగులను పరీక్షించి వారికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, శివ శ్రీనివాస్, సాదుల వెంకటస్వామి, బోయిని సిద్దయ్య, కనుక సంజీవ్, రుద్ర రాంప్రసాద్, దేవా మల్లయ్య, ముత్యాల రమేష్ , ముష్కరి రాహుల్, రాజేశ్వర్ లయన్, లియో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం: జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య



వికారాబాద్ బ్యూరో 21 సెప్టెంబర్ ప్రజాపాలన : ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యంగా కోవిడ్ 19 వ్యాక్సినేషన్ వేయిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ మాసనగారి మంజుల, శివారెడ్డిపేట్ పిఏసిఎస్ చైర్మన్ మాసనగారి ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో కోవిడ్ 19 వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అఫ్జల్ పాషా ( షకీల్ ), మున్సిపల్ కమీషనర్ శరత్ చంద్ర, డాక్టర్ వినోద్, వైద్య సిబ్బందితో కలిసి అవగాహన కల్పించి వ్యాక్సినేషన్ చేశారు. కరోనా మహమ్మారిని తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ వ్యాక్సినేషన్ తీసుకోవాలని సూచించారు. కరోనా వ్యాక్సినేషన్ కారణంగా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావని భరోసా కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ వ్యాక్సినేషన్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, ఏఎన్ఎంలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగు పంటల సర్వే నంబర్ల ఆధారంగా నమోదు వివరాలను సేకరించిన జిల్లా వ్యవసాయ అధికారి పి. సురేష్



సారంగాపూర్, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ బట్టపల్లి లక్ష్మీదేవిపల్లి పెంబట్ల కోనపూర్ సారంగాపూర్ తదితర గ్రామాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి. సురేష్ ఖరీఫ్ సాగు పంటల పేర్లు నమోదు వివరాలను సర్వే నంబర్ల ఆధారంగా సాగు చేస్తున్న పంటలను పర్యవేక్షించి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల దిగుబడిపై రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు వారం రోజుల్లో అవగాహన సదస్సులు రైతు వేదికల యందు ఏర్పాటు చెస్తారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసంగి రభిలో పంటల మార్పిడిపై త్వరలో సమావేశాలు సభలు ఏర్పాటు చేస్తారని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు గురించి విస్తరణ అధికారులు అవగాహన కల్పిస్తారని జిల్లా అధికారి సురేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల్ రైతుబంధు అధ్యక్షుడు కోల శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి తిరుపతి నాయక్ ఏఈవో ఆంజనేయులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బిఎస్పీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్



జగిత్యాల, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొల్లంపల్లి సంపత్ కుమార్ ను నియమిస్తూ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ న్యాయవాది పుప్పాల లింబాద్రి, జిల్లా అధ్యక్షులు చిర్ర శంకర్ లు మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. బిఎస్పీ బలోపేతమే లక్ష్యంగా జిల్లాలోని అన్ని స్థాయిలో కార్యవర్గాల నియామకాలను చేపట్టాలని రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు నియామకాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలని, గడప, గడపకు బిఎస్పీ లక్ష్యాలను చేరవేయాలని కోరారు. సంపత్ కుమార్ మాట్లాడతూ తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర, జిల్లా నాయకులకు బొల్లంపల్లి సంపత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ పెయింటర్స్ కార్మిక సంఘం ఎన్నిక



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్21, ప్రజాపాలన :జిల్లా కేంద్రంలో ని మ్యాక్స్ బిల్లింగ్ లో తెలంగాణ పెయింటర్స్ కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా సంఘం తాత్కాలికంకార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో అధ్యక్షుడిగా యండి. సయ్యద్, గౌరవ అధ్యక్షులుగా ముఖేష్ గౌడ్ప్రధాన కార్యదర్శిగా యండి జమీల్ , ఉపాధ్యక్షునిగా బద్రి నాయక్, కోశాధికారిగా అల్లూరి సునీల్, ప్రచార కార్యదర్శిగా కుంట సంతోష్ , జమీర్ పాషా, పుర్రెల లక్ష్మణ్ , శంకర్ , వసీం , సలహాదారులు గా యూపీ సాదిక్ , యూనియన్ ఆర్గనైజర్ ఎండి మజీద్ , యూనియన్ ఇంచార్జ్ మం చర్ల సదానందం, కమిటీ సభ్యులు శ్రీ హరి, క్రాంతి, తిరుపతి, తోట విజయ్, దాసరి శ్రావణ్ కుమార్, రామరాజు బుక్య వెంకన్న, సభ్యులను ఎన్నుకున్నారు.

## ఖానాపూర్ టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులుగా మహేందర్, అరుణ్ కుమార్





ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్ టీ ఆర్ ఎస్ గ్రామ శాఖ బాధ్యతలు ఇటీవల నియామకం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షుడిగా పి. మహేందర్, ఉపాధ్యక్షులుగా వలవోజు గణేష్, మాదాస్ జగన్, ప్రధాన కార్యదర్శిగా దొంతర మోని అరుణ్ కుమార్, కోశాధికారి ఆకుల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా పసుల వినోద్, ప్రచార కార్యదర్శి దోర్నాల నాగరత్నం, కార్యదర్శి దొంతరమోని శివ, కార్యవర్గ సభ్యులు దొంతర మోని భాగ్యమ్మ, రావుల లక్ష్మమ్మ, బాలరాజు శ్రీను, మటమ్ జంగయ్య తదితరులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. సోమవారం బొంగులూరు కళ్లెం జంగారెడ్డి గార్డెన్లో జరిగిన టిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో వీరి బాధ్యతలను అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఖానాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క టిఆర్ఎస్ కార్యకర్త కు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ను సన్మానించిన సాయిని ప్రసాద్ నేత



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్21, ప్రజాపాలన :తెలంగాణ నేతకాని మహర్ విద్యార్థి సంగం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత మంగళవారం హైదరాబాద్ లోని కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా హైదరాబాద్ జిల్లా పాలనాధికారిగా నియమితులైన ఎల్.శర్మన్ చౌహన్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన జన్నారం మండలం నుండి ఉన్నత విద్యను అభ్యసించి అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ జిల్లాకి కలెక్టర్ గా నియమితులవడం సంతోషకర మని అన్నారు. కలెక్టర్ నేటితరం యువతకు ఆదర్శమని తెలిపారు. జిల్లా కలెక్టర్ గా ప్రజలకు సుపరిపాలనను అందించాలని ఆకాక్షించారు.

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్21, ప్రజాపాలన : తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో హైటెక్ సిటీ లో గల బిసి జాగృతి కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు 1915లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మారుమూల గ్రామమైన వాంకిడి మండల కేంద్రంలో జన్మించారని , తన చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి తన మేనత్త దగ్గర పెరిగిన లక్ష్మణ్ బాపూజీ దేశ స్వతంత్ర ఉద్యమం దగ్గర నుండి నేటి తెలంగాణ ఉద్యమం వరకూ తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాలకు అంకితం చేసిన గొప్ప ఉద్యమకారుడని అన్నారు. ఈ సమాజం మేల్కొనక ముందే బీసీ సంఘాన్ని నెలకొల్పి బీసీలకు రాజ్యాధికారం ఆవశ్యకతను తెలిపినటువంటి గొప్ప వ్యక్తి అని అన్నారు. 1969లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక భూమిక పోషించి జైలుకు వెళ్లినటువంటి ధైర్యశాలితన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వొదులుకుని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాతనే మళ్లీ మంత్రి పదవి స్వీకరిస్తానని చెప్పి గొప్ప రాజనీతిజ్ఞుడు మన లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తన 90 ఏళ్ల వయసులో ఢిల్లీలోని జంతర్మంతర్లో ఒకపక్క ఎముకలు కొరికే చలిని కూడా లెక్కచేయకుండా దీక్ష చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను ఢిల్లీకి చాటిచెప్పిన గొప్ప పోరాట యోధుడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన గుర్తింపు ఇచ్చి జయంతిని వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని ఆయన విగ్రహాన్ని హైదరాబాదులో గల ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని తెలంగాణ బీసీ జాగృతి డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా తెలంగాణ బీసీ జాగృతి అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్, కార్యదర్శి గుమ్ముల శ్రీనివాస్, జిల్లా మీడియా కన్వీనర్ మోదపురం సంతోష్ ఆచార్య, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు మడుపు రామ్ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మే%శీ%త్యల సంతోష్, వైద్య భాస్కర్, గంధ శ్రీ తిరుపతి, కార్యదర్శి కీర్తి బిక్షపతి, సహాయ కార్యదర్శి బద్ది శ్రీను, ప్రచార కార్యదర్శి నగునూరి లక్ష్మణ్, కార్యనిర్వాహక కార్యదర్శి గుమ్మల శ్రీనివాస్, మహిళా నాయకురాలు భీమరి విజయ, కార్యవర్గ సభ్యులు కుదురుపాక రవీందర్, చదువుల వినోద్, మిట్ట మధుసూదన్, నడిమెట్ల నరేష్, నీలం శంకర్, తదితర బిసి పాల్గొన్నారు.




## మధిర నియోజకవర్గ ఆర్యవైశ్య సంక్షేమ సంఘం చైర్మన్, సభ్యుల ఎన్నికల




మధిర, సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి:జిల్లా ఖమ్మంఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు సిద్ధం శెట్టి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కోదుమూరి భద్రయ్య, వెలంపల్లి వెంకట సుబ్బారావు, కేతపల్లి రాజేష్ లు ప్రకటించారు. ఈ సందర్భంగా మదిర నియోజకవర్గ ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహంకాళి వెంకట శ్రీనివాస రావు, పరిశ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటు పడతామని ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేద ఆర్యవైశ్యులకు అందేల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంక్షేమ సంఘం కన్వీనర్ పల్లపోతు ప్రసాదరావు, మిరియాల కాశీ విశ్వేశ్వరరావు,యర్రా లక్ష్మణరావు, శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ళ కృష్ణ , ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు, చారు గుండ్ల నరసింహమూర్తి, కొల్లా రామారావు, చల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన చైర్పర్సన్



జగిత్యాల, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంగడి బజార్ వద్ద విగ్రహానికి మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ. శ్రావణి ప్రవీణ్ పూలమాల వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో కృషి మరువలేనిది అన్నారు. వారి విశిష్టత గురుంచి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు బోగ. వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష కార్యదర్శి, రుద్ర శ్రీనివాస్, చేటపెల్లి సుధాకర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వొల్లాల గంగాధర్, బోగ జిఆర్, కౌన్సిలర్లు అల్లే గంగసాగర్, గుర్రం రాము, నాయకులు అడువాల లక్ష్మణ్, శ్రీ మంజరి, ఎలిగేటి నర్సయ్య పద్మశాలి సంఘం కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**భట్టి విక్రమార్క చొరవతో సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు**



మధిర సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మండలంలోని మర్లపాడు,మడుపల్లి గ్రామాల లోని పలువురు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్స్ నందు చికిత్స పొందిన అనంతరం అక్కడ అయిన ఖర్చు ను తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ. మధిర శ్యాసన సభ్యులు మల్లుభట్టి విక్రమార్క ద్వారా దరఖాస్తు చేసుకోగా మల్లుభట్టి విక్రమార్క సిఫార్సు మేరకు పలువురికి సీఎం సహాయ నిధి నుండి చెక్కులు మంజూరు అయ్యాయి. కాగా అట్టి చెక్కులను ఈ రోజు మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిశోర్ చేతుల మీదుగా అందించటం జరిగింది,లబ్దిదారులకు వివరాలు. ఆనందరావు.మడుపల్లి..15,000 రాములమ్మ,మర్లపాడు. 19,500,వారికిఅందించటం జరిగింది.. ఈ కార్యక్రమంలో మధిర మండల %ంష% సెల్ అధ్యక్షులు దారా బాలరాజునియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డిమండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవి కుమార్,మండల అధ్యక్షుడు కోరంపల్లి చంటి, పట్టణ అధ్యక్షులు షేక్ బాజిటౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్,మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావు ,కాంగ్రెస్ నాయకులు ఆదిములం శ్రీనివాసరావు,మొదలగు వారు పాల్గొన్నారు.

## తుమ్మల వెంకటరెడ్డికి ఘనంగా సన్మానం



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి ని మచ్చగిరిగుట్ట దేవస్థాన చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడిగే బుచ్చయ్య,సత్తయ్య, మొగిలి పాక రమేష్,బత్తుల అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## దళిత బంధు ప్రతి గ్రామానికి ఇవ్వాలి



ఎర్రుపాలెం సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత బంధు ప్రతి ఒక్క మండలానికి ప్రతి ఒక గ్రామానికి ఇవ్వాలని ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండల డిప్యూటీ తాసిల్దార్ కి దళిత బంధు ప్రతి గ్రామానికి ప్రతి మండలానికి అమలు చేయాలని అని ఒక అప్లికేషన్ ని తయారు చేసి దానిలో ప్రతి వ్యక్తి సంతకం, ఫోన్ నెంబర్, గ్రామం పేరు రాసి ఉంచి ఆ పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ కు ఇవ్వడం జరిగింది. ఒక %ష్ట్రబ%ఈ కార్యక్రమంలో మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దేవరకొండ శీను, మదిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, కిసాన్ సెల్ అధ్యక్షులు శీలం నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టియుసి అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, మైనారిటీ అధ్యక్షులు షేక్ జాన్ బాషా, లింగాల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర రామ్ చందర్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య, ఎంపిటిసి పసల జ్యోతి విజయానంద్,ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, నాయకులు బండారు నరసింహారెడ్డి,జినుకల దానయ్య,క్యాదరి శ్రీనివాస్,ఆవుల స్వామి,బుర్ర నరసింహ,శ్రీనువాసు, శ్రీశైలం,సురకంటి నాగార్జున్ రెడ్డి,జగన్,నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

## మల్లారం నెమలి రూట్ లో బస్ సర్వీస్ ఏర్పాటు చేయాలి: విద్యార్థులకు సమయం అనుకూలంగా బస్ సర్వీసులు నడపాలి



మధిర సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి: మండలం పరిధి రోజు మల్లారం నెమలి రూట్ లో బస్సు సర్వీసులు నడపాలని అఖిల భారత విద్యార్థి సమైక్య %ూ×ాఖీ% మధిర నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మధిర డిపో మేనేజర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్మాట్లాడుతూ మల్లారం నెమలి రూట్ లో బస్సు లేకపోవటం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గతంలో బస్ సర్వీస్ ఉండేదని కానీ ఇప్పుడు లేకపోవడం వల్ల విద్యార్థులు సకాలంలో కళాశాలకు చేరుకోలేక పోతున్నారు అని బస్సు లేకపోవటం వల్ల ఆటోలు ద్వారా అధిక ఛార్జీలు చెల్లించి కళాశాలకు వెళ్తున్నారని తక్షణమే ఈ రూట్లో బస్ సర్వీస్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా మధిర నుంచి వంగవీడు కూడా బస్ సర్వీసులు ఏర్పాటు చేయాలని కల్లూరు రూట్ లో బస్సు సర్వీసుల సంఖ్యను పెంచాలని ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి గోపవరం, మధిర నందిగామ రూట్ లో అదనంగా బస్ సర్వీసులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో %ూ×ాఖీ% మధిర డివిజన్ కార్యదర్శి ఉగం సురేష్ మండల నాయకులు సాయి అజయ్ సురేష్ కళ్యాణి సరిత స్వాతి తేజ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురంలో నూరు శాతం కోవిడ్-19 వ్యాక్సినేషన్




వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో కోవిడ్-19 వ్యాక్సినేషన్ 100 శాతం పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చంద్రమౌళి,హెల్త్ అసిస్టెంట్లు జె. సత్తయ్య,యన్. అనిత, ఆశావర్కర్ సుజాత, అంగన్వాడి టీచర్ సక్కుబాయ్,గ్రామ పంచాయతీ సిబ్బంది పద్మ,సత్తయ్య,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ జనరల్ సెక్రెటరీ మడుపు వేణుగోపాలరావుకు సన్మానం



ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 21, ప్రజాపాలన ప్రతినిధి:సోమవారం జరిగిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ మున్సిపల్ అధ్యక్ష, కార్యదర్శి నియామక ఎన్నికల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు మడుపు వేణుగోపాల్ రావు ఎన్నికైన సందర్భంగా అదే గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఇబ్రహీంపట్నంలో వేణుగోపాల్ రావుకు పార్టీలకతీతంగా ఆయనకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రావు మాట్లాడుతూ పార్టీ నాకు ఈ బాధ్యత ఇచ్చినందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. సత్కరించిన వారిలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దొంతర మోని రాములు, గ్రామ అధ్యక్షుడు పి మహేందర్. దశరథ, మహేష్, శివ, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## తెరాస కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



బీరుపూర్, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కొల్వాయి గ్రామానికి చెందిన తెరాస కార్యకర్త గుండ సురేష్ కుమారుడు లోకేష్ అనారోగ్యంతో బాధపడుతు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కుటుంబానికి భరోసా ఇచ్చి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కౌన్సిలర్ కూసరి అనిల్ పృథ్వీదర్ రావు రమేష్ రావు తదితరులు ఉన్నారు.



## ఇంజనీర్ డే అవార్డు అందుకున్న ఎస్ జి ఎస్ మూర్తి కి సన్మానం

బాలాపూర్:సెప్టెంబర్21ప్రజాపాలన ప్రతినిధి : అవార్డు రావడం సంతోషంగా ఉందని ఎం. వి. ఎస్. ఆర్ సివిల్ ఇంజనీర్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ఎస్. జి. ఎస్. మూర్తి అన్నారు. ఇంజనీర్ డే సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని గొప్ప ఇంజనీరింగ్ కాలేజ్ అధ్యాపకునికి సోమాజిగూడ లో ఏర్పాటుచేసిన ఏ. సి. సి. ఎ ఆధ్వర్యంలో మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజ్ సివిల్ అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ ఎస్ జి ఎస్ మూర్తిని నియోజకవర్గ తెరాస పలువురు నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. తెరాస నాయకులు మాట్లాడుతూ.... ప్రముఖ ఇంజనీర్ అవార్డు వచ్చిన సందర్భంగా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు, కంగ్రాట్యులేషన్స్ తెలిపారు. ఎంతోమందిని గొప్ప సంకల్పంతో ఇంజనీర్లగా తీర్చిదిద్దుతున్న మన అధ్యాపకునికి మును ముందు ఎన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వంటేరు నరసింహారెడ్డి,మామిడి సుదర్శన్ రెడ్డి, ఎర్ర ఆంజనేయులు, వెంకటేశ్, తదితరులు సన్మానించారు.

## వాసవి భవన్ లో రైతు అవగాహన సదస్సు

పాలేరు, సెప్టెంబరు 21.ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి శ్రీభక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం నేలకొండపల్లిలోని వాసవీభవన్లో రైతు అవగాహనా సదస్సును నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షులు వెల్లంపల్లి శ్రీనివాసరావు తెలిపారు.అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ.వ్యవసాయం నందు మేలైన యాజమాన్య పద్ధతులు, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణపై అవగా వ్యవసాయ అధికారులు హవగాహన, కల్పిస్తారన్నారు. ప్రభుత్వం ద్వారా రైతులకు అందుతున్న పథకాలను వివరిస్తారన్నారు. రైతు సోదరులు ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రైతు అవగాహనా సదస్సులో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాసరావు కోరారు. ఈకార్యక్రమంలో నెల్లూరి వీరబాబు,గంజికుంట్ల వెంకన్న, పొన్నగాని శ్రీనివాసరావు, చావా గణపతిరావు, మద్ది లెనిన్, గెల్లా జగన్మోహన్రావు, వల్లంచెట్ల భాస్కరరావు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

అక్కడ పోలీసులు ఆమెను అడ్డుకోవడంతో షర్మిల, ఆమె పార్టీ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు షర్మిలను అరెస్టు చేశారు. విషయం తెలియడంతో మేడిపల్లి పీఎస్‌కు వైఎస్సార్ టీపీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చారు. దీంతో షర్మిలను పోలీసులు ఘటకేశ్వర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వందల మంది నిరుద్యోగులను పొట్టనపెట్టుకున్న హంతకుడు కేసీఆర్ అని... షర్మిల మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నామనే.. తమ దీక్షకు అనుమతి ఇవ్వలేదని ఆమె ధ్వజమెత్తారు.

## పవార్ వెన్నుపోటుదారు: శివసేన సంచలన వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

మహావికాస్ అగాడీ (శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ ప్రభుత్వం) ప్రభుత్వం కేవలం కొన్ని సర్దుబాట్లతో ఏర్పడ్డది" అని అన్నారు. భారతీయ జనతా పార్టీతో కొనసాగిన రెండు దశాబ్దాల పొత్తును తెంచుకుని ఎన్సీపీ, కాంగ్రెస్ పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన శివసేన మళ్లీ బీజేపీ వైపుకు వెళ్తోందన్న వార్తలు గుప్పుమంటున్నాయి. తాజాగా పార్టీ సీనియర్ నేత అనంత్ గీతే చేసిన వ్యాఖ్యలు అందుకు మరింత ఊతమిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కొద్ది రోజుల క్రితం శివసేన అధికారిక పత్రిక సామ్నాలో మోదీని పొగుడుతూ ఆర్టికల్ రావడం, అనంతరం బీజేపీ నేత, కేంద్ర మంత్రిని "సహజ మిత్రుడు, భవిష్యత్‌లో కలిసి పనిచేయొచ్చు" అంటూ శివసేన అధినేత, సీఎం ఉద్దవ్ థాకరే అంటూ వ్యాఖ్యానించడం ఇందుకు ప్రధాన కారణాలు.

## విస్తరణ హుజురాబాద్ తర్వాతే ..!

(మొదటిపేజీ తరువాయి)

గెలవాల్సి ఉంటుంది. అంతకు మించి ఆయనకు వేరే దారి కన్పించడం లేదు. ఈటల రాజేందర్ పాదయాత్ర, సభలకు కూడా గతంలో ఉన్న రెస్పాన్స్ లేకపోవడమే ఇందుకు ఉదాహరణ.హుజూరాబాద్ లో పోటీ బీజేపీ, టీఆర్ఎస్ మధ్యనే ఉంటుంది. బీసీ సామాజికవర్గాన్ని తన సొంతం చేసుకుందామనుకున్న ఈటల రాజేందర్ కు అభ్యర్థి రూపంలో కేసీఆర్ కొత్త చిక్కులు తెచ్చిపెట్టారు. ఇక్కడ గెల్లు శ్రీనివాస్ ను అభ్యర్థిగా ప్రకటించడంతో బీసీ ఓట్లలో కూడా చీలిక వచ్చే అవకాశం స్పష్టంగా కన్పిస్తుంది. దీనికి తోడు ఈటల రాజేందర్ వెంట ఉన్న ముఖ్యనేతలందరూ తిరిగి టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.దళితబంధు పథకాన్ని హుజూరాబాద్ లో సుమారు 17 వేల మందికి ఇవ్వనున్నారు. సర్వే ద్వారా దళిత బంధు అర్హులను ప్రభుత్వం తేల్చింది. వారి ఖాతాల్లో పది లక్షలు పడితే దాదాపు ముప్పయి ఐదు వేల ఓట్లకు గండిపడినట్లేనని ఈటల రాజేందర్ భావిస్తున్నారు. పోనీ దళిత బంధు పథకం ద్వారా ఇతర సామాజికవర్గాలు తనవైపు తిరిగే అవకాశముందని ఈటల రాజేందర్ నిన్న మొన్నటి వరకూ భావించారు. కానీ ఆ చాన్స్ కూడా లేనట్లే కన్పిస్తుంది. సామాజికవర్గాల వారీగా అధికార టీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఓట్ల కొనుగోళ్లను ప్రారంభించిందంటున్నారు. దీంతో పాటు ఈటల రాజేందర్ కు ఓటేసినా మరో రెండున్నరేళ్లు నియోజకవర్గం అభివృద్ధి ఏమీ జరగదన్న పాయింట్ ను కూడా టీఆర్ఎస్ నేతలు హైలెట్ చేస్తున్నారు. కులాల వారీగా ఆకట్టుకునేందుకు టీఆర్ఎస్ ప్రయత్నిస్తుండటంతో ఈటల రాజేందర్ కు రాజకీయంగా ఇబ్బందులు తప్పవన్నది విశ్లేషకుల అంచనా.

## అధికారులు టీబీజీకేఎస్ కు వత్తాసు పలుకొద్దు: ఐఎన్టీయూసీ నాయకుల డిమాండ్

బెల్లంపల్లి సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లం పెల్లి ఏరియాలో గుర్తింపు కార్మిక సంఘమైన టీబిజీకేఎస్ కు సింగరేణి సంస్థ అధికారులు వత్తాసు పలుకుతూ కార్మికులను ఇబ్బందికి గురి చేస్తున్నారని ఈ పద్ధతిని మార్చుకోవాలని బెల్లంపల్లి ఏరియా ఐఎన్టీయూసీ నాయకులు అధికారులను డిమాండ్ చేశారు.మంగళ వారం నాడు స్థానిక యూనియన్ కార్యాలయంలో మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియా లో గుర్తింపు కార్మిక సంఘం వారు చెప్పినట్లు వారి ఇష్టారీతిన సింగరేణి అధికారులను బ్లాక్ మెయిల్ చేసి వారి కార్యకర్తలకు నచ్చిన స్థానాలకు బదిలీలు చేస్తూ అదేవిధంగా ఎస్ %ండ% పి సి డిపార్ట్మెంట్లో వారికి నచ్చిన పోస్టుల్లో సంవత్సరాల తరబడి ఉంచుతూ కార్మికులందరినీ ఇబ్బంది పెడుతున్నారని, ఇలాంటి చర్యలతో సింగరేణి మొత్తంగా కార్మికులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకత సంవత్సరం ప్రారంభమై ఆరు నెలల కాలం గడిచిన లాభాల వాటా ఇప్పటివరకు ప్రకటించకపోవడం చాలా విచారకరమని, రానున్న రోజుల్లో ఐఎన్ టి యు సి



అధికారంలోకి తప్పక వస్తుందని ఇప్పుడు ఏదైతే కార్మికులను ఇబ్బంది పెడుతున్నారో రేపు వారికి కూడా అదే పరిస్థితి వస్తుందని గమనించాలని అన్నారు. అధికారులు టీబీజీకేఎస్ కు వత్తాసు పలకకుండా కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడాలని ఐ ఎన్ టి యు సి డిమాండ్ చేస్తుందని అన్నారు. కార్మికులు కష్ట నష్టాలు ఓర్చి ఉత్పత్తి చేస్తున్నప్పటికీ కార్మికులను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు సిద్ధం శెట్టి రాజమౌళి, బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్, కౌన్సిలర్ గుజ్జ రవి ఏరియా కార్యదర్శి మాధవ కృష్ణా, కేంద్ర కమిటీ కార్యదర్శి కుక్కల ఓదెలు, ఏరియా నాయకులు పార్వతి సత్తయ్య, సంజీవరెడ్డి, తిరుపతి, స్వామి, మల్లికార్జున్, చంద్రశేఖర్, బి, కోటేశ్వర్ వర్క్ షాప్ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో పార్కుల అభివృద్ధికి కృషి

**కార్పొరేటర్ రమ వెంకటేష్ యాదవ్**



మేడిపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్లో పార్కుల అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ గుర్రాల రమ వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈమేరకు డివిజన్లోని జ్యోతి నగర్ కాలనీలో పార్క్ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు స్వామి, మాజీ అధ్యక్షులు తోట నర్సింహ రవి భాస్కర్ యాదవ్ పరమేష్ భాస్కర్ నర్సింగ్ రాజు జాంగిర్, సత్తి మరియు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రులకు సహకరించిన అధికారులకు సన్మానం



బాలాపూర్:సెప్టెంబర్21,ప్రజాపాలన ప్రతినిధి : గణేష్ ఉత్సవ సమితి బాలాపూర్ గణేషు నవరాత్రులలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, పలువురు సహకరించిన ప్రతి ఒక్కరికి సన్మానించారు. బాలాపూర్ గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి తో పాటు సభ్యులందరూ నవరాత్రుల్లో బందోబస్తు ఏర్పాటు చేసిన బాలాపూర్ పోలీస్ స్టేషన్ శాఖ సి ఐ , భాస్కర్, ఎస్సైలు సైదులు,నాగరాజు, వెంకట్ రెడ్డి, లింగుస్వామి, కృష్ణ రెడ్డి, శ్రీనివాసులు వారి సిబ్బంది. అలాగే విద్యుత్ శాఖ ఏ ఈ మహమూద్ పాషా, ఏ డీ వెంకట నర్సింహా రెడ్డి, డీ. ఈ రాజా రామ్ రెడ్డి, వారి సిబ్బంది. బడంగ్ పేట్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ మనోహర్ రెడ్డి, కార్పొరేషన్ వివిధ శాఖల సిబ్బంది. జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, మున్సిపాలిటీ సిబ్బందికి, జిహెచ్ఎంసి సిబ్బందికి , చాంద్రాయణ్ గుట్ట పోలీసు స్టేషన్ సిబ్బందికి,ఎలాక్ట్రనిక్ మీడియా, ప్రింట్ మీడియా సోదరులకు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నేను చీరలు పంచిన తర్వాతే కేసీఆర్ చీరలు పంపిణి చేశారు

**మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు**



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్21, ప్రజాపాలన :నేను చీరలు పంచిన తర్వాతే కేసీఆర్ చీరలు పంపిణి చేశారని మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆన జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలోని పద్మనాయిక ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు ప్రేమ్ సాగర్ రావు కు గజమాల తో సత్కరించారు. అనంతరం సిఎల్పీ నేత భట్టి విక్రమార్క,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఎమ్మెల్యే శ్రీదర్ బాబు,డీసీసీ అధ్యక్షురాలు సురేఖ తో కలిసి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ 2018 లో ప్రారంభించిన చీరల పంపిణీ పది సంవత్సరాల పాటు కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 2018లో చీరలు పంపిణీ చేస్తే



కొందరు కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పంపిణీ చేశారని అనడం శోచనీయమన్నారు. 2018నుండి ఇప్పటి వరకు ఏడాది చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు,గెలుపు,ఓటములకు ఎలాంటి సంబంధం లేకుండా బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కరోనా సమయంలో ఎంతో మందిని ఆదుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. గత 5సంవత్సరాలుగా నియోజకవర్గంలో ప్రజల దాహార్తి తీర్చడానికి ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫరా చేయడం జరిగిందన్నారు. తాము చీరలు పంపిణీ చేసిన తర్వాతనే కేసీఆర్ చీరల పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఎక్కడైనా పేద కుటుంబం లో ఎవరైనా మృతి చెందితే వారిని ఆర్థికంగా ఆదుకున్నాం. కరోనా సమయంలో 2లక్షల 60వేల మాస్క్ లను పంపిణీ చేశామన్నారు. సోడియం క్లోరైడ్ ద్రావణం ను ప్రతి వార్డులో పిచికారి చేయడం జరిగిందన్నారు. ఆక్సీజన్ సిలిండర్లను,ఆసుపత్రిలో మూడు పుటల భోజనం అందించడం జరిగింది. రేమిడిసివర్ ఇంజక్షన్ లు సైతం అందించి ప్రాణాలు కాపాడటం,బ్లాక్ ఫంగస్ సోకిన 25 మందికి,అందులో టీఆర్ఎస్ పార్టీకి చెందిన వస్తున్నప్పటికీ అందించడం జరిగిందన్నారు. 61 యేళ్లు ఉన్నప్పటికీ ఇకనుండి జీవితకాలం పాటు,అభివృద్ధి చెందిన నియోజకవర్గాల్లో కాకుండా అభివృద్ధి చెందని నియోజకవర్గాల్లో పనిచేస్తానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపొంది క్యాబినెట్ హోదాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పి.రవీందర్రెడ్డి**

మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 21, ప్రజాపాలన : తెలంగా రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, హైదరాబాద్లో నిర్వహించనున్న యు.పి.ఎన్.సి. (సి.ఎన్.ఎ.టి.-2022)కి సంబంధించి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ హైదరాబాద్ లో ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలోని డిగ్రీ పూర్తి చేసుకున్న ఎన్.సి., ఎన్.టి., బి.సి., మైనార్టీ, దివ్యాంగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పి. రవీందర్ రెడ్డి, ఎన్.సి. స్టడీ సర్కిల్ సంచాలకులు డా? కె. రమేష్ మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయలకు మించి ఉండరాదని, ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగంలో ఉండరాదని, గతంలో సి.ఎన్.ఎ.టి. శిక్షణ తీసుకున్న వారు అనర్హులని, 2021-22 సం?లో ఎలాంటి విద్యా కోర్సులు చేయకుండా ఉన్న వారు మాత్రమే అర్హులని, యు.పి.ఎన్.సి. నిర్దేశించిన అర్హతల ప్రకారం అభ్యర్థి అర్హులై ఉండాలని తెలిపారు. అభ్యర్థులు అక్టోబర్ 10వ తేదీ లోగా ఆన్లైన్ దరఖాస్తులకు వెబ్సైట్లో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని ఆసక్తి, అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేడు ఆబ్కారీ శాఖ మంత్రి జిల్లాకు రాక

**ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ టి.నరేందర్**

మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 21, ప్రజాపాలన : ఈ నెల 22న రాష్ట్ర ప్రొహిబిషన్ %ండ% ఎక్సైజ్, క్రీడలు, యువజన సర్వీసులు, పురావస్తు, పర్యాటక శాఖ మాత్యులు డా? వి. శ్రీనివాస్ గౌడ్ జిల్లాకు రానున్నట్లు జిల్లా ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ టి.నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సాయంత్రం 4.45 గం?లకు లక్షెట్టిపేటకు చేరుకొని ఎక్సైజ్ స్టేషన్ భవనాన్ని ప్రారంభిస్తారని, సాయంత్రం 5.30 గం?లకు మంచిర్యాల పట్టణానికి చేరుకొని ఎక్సైజ్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన అనంతరం 6.30 గం?లకు స్థానికంగా ఏర్పాటు చేసిన సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ ప్రారంభించి రాత్రి 9 గం?లకు తిరిగి హైదరాబాద్ కు బయలుదేరుతారని ఆయన తెలిపారు.

## ఆఫ్గన్ లో ఆకలి కేకలు

కాబూల్, సెప్టెంబర్ 21, :ఆఫ్ఘనిస్తాన్ ప్రజాస్వామ్య పరిపాలన నుంచి తాలిబన్ల పరిపాలన చేతికి వచ్చి నెలరోజులయ్యింది. తాలిబన్ల నీడలోకి చేరుకున్న అఫ్ఘనిస్థాన్‌లో ఈ నెలరోజుల్లో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. ఇప్పటికే పేరు మార్చుకున్న ఆఫ్ఘనిస్తాన్ తాజాగా పరిపాలనా విధానాన్ని కూడా మార్చుకుంది. ఆఫ్ఘనిస్తాన్ ను ఓ కౌన్సిల్ ద్వారా పరిపాలించనున్నారు. ఇక అక్కడ ఉన్న పరిస్థితులకు తాలిబన్లు చెబుతున్నదానికి చాలా తేడా ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ప్రసుత్తం ఎక్కడ చూసినా ఎవరి నోట విన్నా అక్కడ జరుగుతున్న మారణకాండ గురించే.. అయితే తాలిబన్లు ప్రపంచానికి చెబుతుంది వేరు.. స్థానికంగా వారు ప్రవర్తిస్తున్న తీరు వేరు అని పలు సంఘటనల ద్వారా తెలుస్తోంది. తాలిబన్లు చేస్తున్న అకృత్యాలకు ఆడ, మగ, చిన్న, పెద్ద అనే తేడా లేదు.. అందరూ బాధితులుగా మారిపోయారు. ప్రభుత్వాన్ని నడపడానికి రంగంలోకి దిగిన తాలిబన్లు ప్రజలకు కనీస సౌకర్యాలను కూడా కల్పించలేని స్థితిలో ఉన్నారు. ఇక పరిషియా చట్టం పేరుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే స్థానికంగా తాలిబాన్లపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అయితే తాలిబన్లు చేసే అకృత్యాలకు జడిసి.. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో? ఎవరినీ తాలిబన్లు కిడ్నాప్ చేస్తారో? ఎవరిపై కాల్పులు జరుపుతారో తెలియక బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. ఆఫ్ఘనిస్తాన్ లోని పరిస్థితులు నెల రోజుల నుంచి క్రమంగా దిగజారుతున్నాయి. ప్రజలు ఆర్థికంగా అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. కనీసం మూడు పూటలా తిండి లేని స్టేజ్ లో ఉన్నారు. ఆర్థిక కష్టాలను తట్టుకోలేక.. కనీసం తినడానికి అయినా డబ్బులు వస్తాయని.. ఇంట్లోని ఖరీదైన వస్తువులను రోడ్లమీద పెట్టి తక్కువ ధరకు అమ్మకానికి పెట్టారు. కాబుల్ లో ఎక్కడ చూసినా రోడ్లపై ఇళ్లలోని వస్తువులే దర్శమనిస్తున్నాయి. అయితే తక్కువ ధరకు ఫ్రిజ్ వంటి అయినప్పటికీదేశంలోని పరిస్థితులన్నీ రోజురోజుకు దిగజారిపోతున్నాయి. కనీసం మూడుపూటలు కుటుంబ సభ్యులకు తిండిపెట్టలేని పరిస్థితి నెలకొంది. దీంతో అఫ్ఘన్లు తమ ఇళ్లలోని వస్తువులన్నింటిని రోడ్లపైకి తీసుకొచ్చి వచ్చిన ధరకు అమ్ముకుంటున్నారు. ఈ కారణంగా కాబుల్ లో ఎక్కడ చూసినా రోడ్లపై ఇళ్లలోని వస్తువులే దర్శమనిస్తున్నాయి. అయితే అందరి ఆర్థిక పరిస్థితి ఒకేలా ఉండడంతో చౌకగా వస్తువులు వస్తున్నా వాటివైపు చూసేవారు లేరు. అంతదారుణంగా ఉంది అక్కడ వారి ఆర్థిక పరిస్థితి. ఇక బ్యాంకులు సైతం సరిగ్గా పని చేయకపోవడంతో డబ్బుల కోసం జనాలు అల్లాడుతున్నారు. మరోవైపు అఫ్ఘన్లో ఆహార నిల్వలు తగ్గిపోవడంతో నిత్యావసర ధరలకు రెక్కలొచ్చాయి. ఓ మాదిరి ధనిక కుటుంబం సైతం కూరగాయలను కొనలేని స్టేజ్ కు చేరుకుంది. కనీసం కిలో బంగాళ దుంపలు కొనాలన్నా ఆలోచించే పరిస్థితులున్నాయి. ఇప్పుడు అక్కడ కిలో ఆలు మన దేశపు కరెన్సీలో మూడు వేలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆఫ్ఘనిస్తాన్ లో వర్తక వాణిజ్య సంబంధాలను ఇతర దేశాలు తెంపుకున్న నేపథ్యంలో బయటి దేశం నుంచి ఆఫ్ఘనిస్తాన్ కు ఆహార దిగుమతులు లేకపోవడంతో నిత్యావసర ధరలు రోజురోజుకు మరింత పెరిగిపోతున్నాయి. తమ ను ఆదుకోవాలి అఫ్ఘన్లు ప్రపంచ దేశాలను కన్నీటితో వేసుకుంటున్నాయి. కనీసం దేశం విడిచి బయటకు వెళ్లే పరిస్థితులు కూడా లేవు.



# చిరుత పిల్ల దెబ్బకి బ్లాస్ట్ అవ్వాల్సిందే!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా పరిచయం చిరుత మూవీ తో బీహార్ సోయగం నేహాశర్మ తెలుగు తెరకు ఎంట్రీ ఇచ్చింది. డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ మూవీలో నేహా అందాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విషయం తెలిసిందే. గ్లామర్ షోతో తనేంటో తొలి చిత్రంతోనే నిరూపించుకున్న నేహా ఆ తర్వాత బాలీవుడ్ కే పరిమితమైంది. అక్కడ వరుస చిత్రాల్లో నటిస్తోంది. నేహా శర్మ గత కొంత కాలంగా సోషల్ మీడియా వేదికగా చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదు. ఓవర్ డోస్ పోజులతో నేహా చేసే హంగామాకు కుర్రకారు గుండెలు గుల్లయిపోవడం ఖాయం. చిరుత తరువాత తెలుగులో ఒకటి రెండు చిత్రాల్లో మాత్రమే కనిపించి ఆ తరువాత బాలీవుడ్- పంజాబీ చిత్రాల్లో మెరిసింది. ఇప్పటికే హిందీతో పాటు పంజాబీ చిత్రాల్లో నటిస్తూ సమయం చిక్కినప్పుడల్లా ఇన్ స్టాని హీటెక్కించేస్తోంది. గ్లామర్ కోణంలో కట్టిపడేయంలో ఏమాత్రం తగ్గని నేహా తాజాగా ఇన్ స్టా వేదికగా పంచుకున్న ఫొటోలు ఫ్యాన్స్ తో పాటు నెటిజన్స్ కి మతిపోగొట్టేస్తున్నాయి. ఇప్పటికే బికినీ ధరించి ఫొటోలకు పోజులిచ్చి ఫ్యాన్స్ ని రెచ్చగొట్టిన నేహా తాజాగా ఇన్నర్ అందాలతో మతులు పోగొడుతోంది. వోరగా మత్తుగా చూస్తూ నెటిజనులకు వలపు వలలు విసురుతోంది. నేహా దూకుడుకు ఊపిరాడక ఉక్కిరి బిక్కిరయ్యే సన్నివేశమే కనిపిస్తోంది అంటూ యూత్ ఒకటే కామెంట్లతో విరుచుకుపడుతున్నారు. సినిమాలు పెద్దగా లేకపోవడంతో నేహా ఇన్ స్టాని హీటెక్కిస్తూ రోజుకో రకంగా అభిమానుల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దీంతో ఫ్యాన్స్ టెంపరేచర్ అంతకంతకు రైజ్ అవుతోంది.

# ప్రభాస్ వదిలిన 'ఆకాశవాణి' ట్రైలర్..!




దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి శిష్యుడు అశ్విన్ గంగరాజు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం"ఆకాశవాణి". విలక్షణ నటుడు సముద్రఖని - వినయ్ వర్మ - తేజ కాకుమాను - ప్రశాంత్ - గెటప్ శీను ఈ సినిమాలో ప్రధాన పాత్రలు పోషించారు. జూన్ మొదటివారంలో విడుదల కావాల్సిన ఈ చిత్రం కరోనా సెకండ్ వేవ్ ప్రభావం వల్ల వాయిదా పడింది. అయితే ఇప్పుడు థియేట్రికల్ రిలీజ్ ను స్కిప్ చేసి డైరెక్ట్ ఓటీటీ విడుదలకు వెళు_న్నారు. సోనీ లివ్ డిజిటల్ ఫ్లాట్ ఫార్మ్ లో సెప్టెంబర్ 24 నుండి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది.'ఆకాశవాణి' నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషన్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని కలిగించి. స్ట్రీమింగ్ డేట్ దగ్గర పడుతుండటంతో తాజాగా సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ట్రైలర్ ను విడుదల చేసి చిత్ర బృందానికి విషెస్ అందజేశారు. 'మనం బతికినా సచ్చినా.. తిన్నా పస్తున్నా.. ఎవరి వల్ల.. దేవుడి వల్ల.. దొర వల్ల' అంటూ ఓ పెద్దాయన చెప్పే డైలాగ్ తో ఈ ట్రైలర్ ప్రారంభమైంది. కొండ ప్రాంతంలో నివసిస్తూ.. ఓ దొర కనుసన్నల్లో బ్రతుకుతున్న ఆదివాసీల జీవితాన్ని ఇందులో చూపించారు.'గొర్రెలకు కొమ్ములు.. గూడేనికి దమ్ములు ఉండకూడదు' అని భయపెట్టే వ్యక్తుల నుంచి కాపాడమని ఆ దేవుడి మీద భారం వేసిన అమాయకపు ప్రజలను చూడొచ్చు. భూస్వామి అణచివేత మరియు మూఢ నమ్మకాల మధ్య చిక్కుకున్న గూడెంవాసులను కాపాడటానికి ప్రయత్నించే చంద్రం మాస్టార్ గా సముద్రఖని కనిపిస్తున్నారు. అయితే ఒక రేడియో వారి జీవితాల్లోకి ప్రవేశించి తర్వాత అన్ని విషయాలు మారిపోతాయని ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. గూడెం ప్రజలకు ఆకాశవాణికి మధ్య కథేంటో తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే. ఫెంటాస్టిక్ అండ్ ఫ్రెష్ విజువల్స్ మరియు అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ తో కూడిన 'ఆకాశవాణి' ట్రైలర్ ఆకట్టుకుంటోంది. కొత్త దర్శకుడు డైరెక్టర్ అశ్విన్ గంగరాజు తన తొలి సినిమాకి విభిన్నమైన కథాంశాన్ని ఎంచుకున్నాడని తెలుస్తోంది. ఈ చిత్రానికి ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా సంభాషణలు రాశారు. కాల భైరవ సంగీతం సమకూర్చగా.. సురేశ్ రగుతు సినిమాటోగ్రఫీ అందించారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ వర్క్ చేశారు. ఏయూ అండ్ ఐ (%ూఖ ట ×%) స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఎ.పద్మనాభరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు.

# నానీని ఆటపట్టించిన సమంత!



హైదరాబాద్ లో 'సైమా' అవార్డుల సందడి కొనసాగుతోంది. వివిధ భాషలకి చెందిన తారలు తళుక్కున మెరుస్తున్నారు. 2019- 20 సంవత్సరాలకి గాను విజేతలను ప్రకటించగా అందుకు సంబంధించిన హడావిడి కనిపిస్తోంది. 2019లో వచ్చిన 'ఓ బేబీ' సినిమాకి గాను 'ఉత్తమ నటి'గా సమంత ఎంపిక అయింది. 'ఓ బేబీ' .. 'మిస్ గ్రానీ' అనే ఓ కొరియన్ సినిమాకి రీమేక్. సురేశ్ ప్రొడక్షన్స్ వారి నిర్మాణ భాగస్వామ్యంలో ఈ సినిమా నిర్మితమైంది. నందినీ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ సినిమాకి మిక్కీ జె.మేయర్ సంగీతాన్ని అందించాడు.జీవితంలో వృద్ధాప్యం .. ఒంటరితనం చాలా భయంకరమైనవిగా కనిపిస్తాయి. ముఖ్యంగా ఒంటరితనాన్ని ఓడించడం చాలా కష్టంగా అనిపిస్తుంది. ఎవరెవరి కోసమో ఎన్నో త్యాగాలు చేస్తూ కాలాన్ని చాలా వృథా చేశామే అనిపిస్తుంది. మళ్లీ వయసనేది వస్తే ఆ జీవితాన్ని ఇంకా ఎంతో సరదాగా .. సందడిగా గడపాలని అనిపిస్తుంది. అన్ని అవసరాలు తీరిపోయిన తరువాత అందరూ దూరం పెట్టినప్పటికీ వాళ్ల కోసం ప్రాణం కొట్టుకుంటూనే ఉంటుంది అనే విషయాన్ని చాటిచెప్పిన సినిమా ఇది. జీవితంలో అందరికీ ఎదురయ్యే అనుభవమే ఈ కథ కావడంతో వెంటనే కనెక్ట్ అయింది.వృద్ధురాలి పాత్రలో లక్ష్మి కనిపిస్తే .. యవ్వనాన్ని పొందిన ఆ పాత్రలో సమంత మెరిసింది. ఈ కథను నడిపించిన ప్రధానమైన పాత్రలు ఈ రెండే. ఇక రావు రమేశ్ .. రాజేంద్ర ప్రసాద్ పాత్రలు కీలకమైనవిగా కనిపిస్తాయి. ఈ సినిమాలో వైవిధ్యభరితమైన తన పాత్రను సమంత అద్భుతంగా చేసింది. అందువల్లనే ఆమెను ఈ అవార్డు వరించింది. అయితే చెన్నై లో ఉన్న కారణంగా సమంత ఈ అవార్డును స్వయంగా అందుకోలేకపోయింది. ఆమె తరఫున నాని ఈ అవార్డును తీసుకున్నాడు.అందుకు సమంత తనదైన అల్లరితనంతోనే స్పందించింది. "థ్యాంక్యూ నానీ నా బదులుగా అవార్డు తీసుకున్నందుకు. 'ఉత్తమనటి' అవార్డును తీసుకుంటానని ఎప్పుడైనా అనుకున్నావా? అంటూ సరదాగా ఇన్ స్టాలో పోస్ట్ చేసి ఆటపట్టించింది. 'జెర్సీ' సినిమాకిగాను అవార్డు అందుకున్న నానీకి అభినందనలు తెలియజేసింది. సమంతలోని ఈ చిలితనం .. అల్లరితనం .. సమయస్ఫూర్తి కారణంగానే ఆమె ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది.

# విశాల్ తెలుగు డబ్బింగ్ వెనక టాప్ సీక్రెట్ ఇదే



యాక్షన్ హీరో విశాల్ నటించిన ప్రతి తమిళ చిత్రం తెలుగులోకి అనువాదమై విడుదలవుతున్నాయి. పందెం కోడి మొదలు అతడికి ఇక్కడా బోలెడంత క్రేజు ఉంది. విశాల్ నటించిన పందెంకోడి.. అభిమన్యుడు సహా ఎన్నో యాక్షన్ చిత్రాలు తెలుగులోనూ బ్లాక్ బస్టర్లు అయ్యాయి.ఇక తెలుగు వాడిగా విశాల్ కి తెలుగు అనువాదం పెద్ద కష్టమేమీ కాదు. కానీ డబ్బింగ్ రూమ్ లో అతడు పడే శ్రమ ఎలాంటిది? అంటే ఇదిగో ఈ వీడియోనే సాక్ష్యం. ఎంతో ఎమోషనల్ గా అలా ట్రాఫిక్ కానిస్టేబుల్ లా చేతులూపితేనే తెలుగు డబ్బింగ్ చెప్పగలడట! విశాల్ తెలుగులో డబ్బింగ్ చెప్పడం వెనుక ఉన్న రహస్యం బయటపడిందిలా.. అంటూ తాజాగా ఓ వీడియోని రిలీజ్ చేయగా అందులో ఫన్ కడుపుబ్బా నవ్విస్తోంది.చశత్రు డబ్బింగ్ కోసం ఈ శ్రమ అంటూ టీమ్ వెల్లడించింది. డబ్బింగ్ థియేటర్లో మైక్ ముందు నిలబడి విశాల్ ఎంతగా తపిస్తున్నాడో ఈ వీడియో చెబుతోంది. అయితే నోట్లో మాటకు చేతులు ఊవడానికి సంబంధమేమిటి? అంటే.. ఆ సీన్లో ఎమోషన్ అలాంటిది. ఎమోషన్ ని తేవాలంటే అంత ఇదిగా వర్కవుట్ చేయాలన్నమాట. శత్రు .. ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. త్వరలోనే విడుదల చేస్తారు.

# 'రిపబ్లిక్' కోసం మూడో ఫైల్ రిలీజ్ చేసిన దేవ కట్టా!




సాయితేజ్ హీరోగా దేవ కట్టా 'రిపబ్లిక్' సినిమాను రూపొందించాడు. భగవాన్ - పుల్లారావు నిర్మించిన ఈ సినిమాను అక్టోబర్ 1వ తేదీన థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. దాంతో ఈ సినిమా ప్రమోషన్స్ లో దేవ కట్టా బిజీగా ఉన్నాడు. తనదైన స్టైల్లో ఆయన ఈ సినిమా ప్రమోషన్స్ చేస్తుండటం విశేషం. అవినీతి పరులైన రాజకీయ నాయకులను ఎదిరించే ఒక నిజాయితీ పరుడైన కలెక్టర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. అందువలన నిజాయితీ పరులైన ఒక్కో కలెక్టర్ పై ఒక్కో వీడియో చేస్తూ 'థ్యాంక్యూ కలెక్టర్' టైటిల్ తో వాటిని ప్రమోషన్స్ లో భాగంగా వదులుతున్నాడు.అలా తాజాగా ఆయన మూడవ ఫైల్ అంటూ 'రజనీ శేఖ్రీ సైబల్ ' పై ఒక వీడియో చేసి రిలీజ్ చేశారు. కొంతకాలం క్రితం హర్యానాలో జరిగిన ఒక భారీ స్కామ్ ను ఆమె అత్యంత ధైర్య సాహసాలతో బయటపెట్టారు. ప్రాణాలకు తెగించి తన పోరాటాన్ని కొనసాగించారు. అవినీతి పరులైన రాజకీయ నాయకులకు .. అధికారులకు శిక్ష పడేలా చేశారు. ఈ విషయంతో కూడిన వీడియో చూస్తుంటే ఈ సినిమాలో సాయితేజ్ పాత్ర కూడా ఇదే తరహాలో ఉండనుందనే విషయం అర్థమవుతోంది. సామాజిక సందేశం ఉండనుందనే విషయం స్పష్టమవుతోంది.కలెక్టర్ గా సాయితేజ్ నటించిన ఈ సినిమాలో పవర్ఫుల్ పొలిటికల్ లీడర్ పాత్రలో రమ్యకృష్ణ కనిపించనుంది. ఆమె పాత్ర ఈ సినిమాకి హైలైట్ గా నిలుస్తుందని అంటున్నారు. జగపతిబాబు మరో ముఖ్యమైన పాత్రను పోషించారు. మణిశర్మ సంగీతం ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన సాంగ్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. కొంతకాలంగా సాయితేజ్ సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్నాడు. ఈ సినిమా ఆ స్థాయి హిట్ ను అందిస్తుందేమో చూడాలి మరి.

# సంక్రాంతి ముందు ఆచార్య రిలీజ్ ప్లాన్?




మెగాస్టార్ చిరంజీవి బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో కెరీర్ పరంగా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆచార్య రిలీజ్ కి రెడీగా ఉంది. కానీ తేదీపై సందిగ్ధత నెలకొంది. చాలా కాలంగా వాయిదా పడిన ఆచార్య సంక్రాంతి 2022 సీజన్ లో విడుదలవుతుందని ఇప్పటికే కథనాలొచ్చినా దీనిపై అధికారికంగా క్లారిటీ లేదు. ఆచార్య ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. పెండింగ్ పాటల చిత్రీకరణ పూర్తవుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ సైమల్టేనియస్ గా జరుగుతోంది.సంక్రాంతికి ముందు రిలీజ్ తేదీని ఆచార్య బృందం పరిశీలిస్తోంది. ఈ చిత్రాన్ని జనవరి మొదటి వారంలో విడుదల చేయడానికి ఆచార్య నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారని తాజాగా గుసగుసలు వినిపిస్తున్నాయి. జనవరి 7 అలాగే జనవరి 8 తేదీలు ఆచార్యకు అనుకూలం అని భావిస్తున్నారట. అయితే క్రిస్మస్ కానుకగా డిసెంబర్ లో విడుదలైనా ఆశ్చర్యపోనవసరం లేదని ఒక సెక్షన్ లో గుసగుస వినిపిస్తోంది. తేదీ ఫిక్సయ్యాక తదనుగుణంగా అధికారిక ప్రకటన చేయనున్నారని సమాచారం. మరోవైపు చిరు మోహన్ రాజా దర్శకత్వంలో గాడ్ ఫాదర్ రీమేక్ తో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత బాబి - మెహర్ రమేష్ లతో నినివరాలం చేస్తారు.

యువహీరోలకు చిరు స్ఫూర్తి:

మెగాస్టార్ చిరంజీవి 60 ప్లస్ ఏజ్ లో వరుస చిత్రాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. వయసు ఒక నంబర్ మాత్రమేనని ఆయన నిరూపిస్తూ యువహీరోలకే సవాల్ విసురుతున్నారు. ఆచార్యను రిలీజ్ కి రెడీ చేస్తున్న చిరు.. మోహన్ రాజా దర్శకత్వంలో లూసిఫర్ రీమేక్ గాడ్ ఫాదర్ లో నటిస్తున్నారు. దీంతో పాటు మెగాస్టార్ మరో రెండు చిత్రాల్లో నటిస్తారు. మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కనున్న వేదాళం రీమేక్ టైటిల్ గా భోళా శంకర్ని ప్రకటించారు. భోళా శంకర్ టైటిల్ కి తగ్గట్టే మెగాస్టార్ నుంచి గొప్ప వినోదాన్ని అందించనున్నారు.అలాగే మెహర్ కంటే ముందే బాబీతో సినిమా చిత్రీకరణకు వెళ్లాల్సి ఉంటుందిట. కానీ దర్శకుడు బాబి తెరకెక్కించే సినిమాకి టైటిల్ ని అధికారికంగా ప్రకటించలేదు. మెగా బాస్ ని పూర్తి మాస్ రోల్ లో చూపించేందుకు బాబి సిద్ధమవుతున్నారు.చిరు బర్త్ డే రోజున పోస్టర్ ని లాంచ్ చేయగా చక్కని స్పందన వచ్చింది. దీనికి వాల్తేరు వీరన్న లేదా వాల్తేరు శీను అనే టైటిల్ ని పరిశీలిస్తున్నారని కథనాలొచ్చాయి. వైజాగ్ లోని మత్స్యకారుల నేపథ్యంలో మాస్ స్టోరీని బాబి ఎంపిక చేసుకున్నారని ఊహాగానాలు సాగిస్తున్నారు. వాల్తేర్ కి చెందిన వీరన్న కథను బాబి రాసారు. అయితే ఇప్పుడు వీరన్న టైటిల్ మారుతుందని ఊహాగానాలు సాగుతున్నాయి. వాల్తేర్ వీరన్న కాస్తా వాల్తేర్ శీనుగా మార్చారని కథనాలొచ్చాయి. గాడ్ ఫాదర్ చిత్రీకరణ పూర్తి కాగానే బాబీతో సినిమా షూటింగ్ ప్రారంభమవుతుంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ మాస్ ఎంటర్ టైనర్ ని నిర్మిస్తుంది. వరుసగా మూడు సినిమాలు పూర్తయ్యాక మారుతికి ఛాన్సుంటుందని భావిస్తున్నారు.

పరిశ్రమ సమస్యల పరిష్కారంలో చొరవ

కెరీర్ లో ఎంత బిజీగా ఉన్నా సినీపెద్దగా మెగాస్టార్ చిరంజీవి ఇండస్ట్రీ సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. కరోనాలో సీసీసీ పేరుతో సేవలందించిన చిరు యువహీరోల సినిమాలను ఇటీవల ప్రమోట్చ చేస్తున్నారు. మరోవైపు ఏపీలో టిక్కెట్టు ధరల సవరణ జీవో విషయంలో ప్రభుత్వానికి నివేదిస్తూ నిరంతరం వార్తల్లో నిలుస్తున్నారు. పరిశ్రమ తరపున ఆయన సీఎం జగన్ ని సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరుతున్నారు.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989